# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

ఆదివారం 28 జూలై 2024

పేజీలు :10


## తాండూరులోని వివిధ పాఠశాలలను విజిట్ చేసిన అసిస్టెంట్ కలెక్టర్



### విద్యా ప్రమాణాలు పెంచాలి

### అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి

తాండూరు మేజర్ న్యూస్ (జూలై 27): తాండూరు పట్టణంలోని వివిధ పాటశాలలను వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఉమ హారతి శనివారం నాడు సందర్శించారు. టౌన్‌లోనీ పాత తాండూరులో గల నెంబరు 2 పాఠశాలలను రాష్ట బృందంతో కలిసి తీరు తెన్నులు తెలుసుకున్నారు. విద్యార్థులతో ముఖాముఖి గా ఆమె మాట్లాడారు. విద్యను ఎలా అందిస్తున్నారు అని ఆమె అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేశారు చదువు నాణ్యతను మెరుగుపరచేందుకు మరింత కృషి చేయాలి అని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిశీలన బృందం ప్రతినిధులు అభిజిత్,సంతోష్, మండల విద్యాధికారి వెంకటయ్య ,తదితరులు ఉన్నారు.

### ఎంఐఎంను ఓడించడం

## ప్రధాని మోదీ, అమీత్‌షాల వల్లనే కాలేదు



- దేశంలో మతవిద్వేశాలను రెచ్చగొడుతూ బీజేపీ రాజకీయ లబ్ధి
- ఎంఐఎం పార్టీ పటిష్టతకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి
- తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరిస్తాం
- హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ




కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 27): పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్‌లో పోటీ చేసిన తనను ఓడించేందుకు బీజేపీ పార్టీ అన్నీ విధాలుగా ప్రయత్నించిందని, ఎంఐఎంను ఓడించేందుకు ఢిల్లీ నుంచి దారుసాలం వరకు ప్రధాని నరేంద్రమోదీ, అమీత్‌షాలు వచ్చి ప్రచారం చేసినా తనను ఓడించడం సాధ్యపడలేదని హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. కర్నాటక రాష్ట్రం గుర్మిట్‌కాల్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన తిరుగు ప్రయాణంలో శనివారం కొడంగల్ పట్టణంలోని రెడ్డి బసిరెడ్డి గార్డెన్‌లో ఎంఐఎం కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బీ.గుల్షన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.


మిగతా 6లో


### ముఖ్యమంత్రి బహిరంగసభను

## విజయవంతం చేయాలి

### – కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 27): ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా కల్వకుర్తి నియోజకవర్గానికి విచ్చేస్తున్న టిపిసిసి అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి స్వాగతం పలికేందుకు నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు వేలాదిగా తరలిరావాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. కొట్ర చౌరాస్తాలో కేంద్ర మాజీ మంత్రి దివంగత సూధిని జైపాల్‌రెడ్డి విగ్రహావిష్కరణ అనంతరం కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జరిగే ముఖ్యమంత్రి బహిరంగసభకు ప్రజలు, పార్టీ శ్రేణులంతా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు ముఖ్యమంత్రి బహిరంగసభ ఏర్పాట్లను శనివారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వివరిస్తూ ఉమ్మడి కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన ముఖ్యమంత్రి తన సొంత ప్రాంత అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు, బహిరంగసభకు ముందు వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంఖుస్థాపన చేస్తారని వివరించారు. ఈ బహిరంగసభకు రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ్మ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ శాసనసభ్యులు హాజరవుతున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. ఈ బహిరంగసభకు పార్టీ శ్రేణులంతా ప్రజలను తరలించి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. ఈ సమావేశంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు గుర్రం కేశవులు, మానయ్య, ఖాదర్, మండ్లిరాములు, శ్రీనివాస్‌రెడ్డి, రాఘవేందర్, ఖలీల్, జగన్ తదితరులు ఉన్నారు.

### నారాయణ స్కూల్‌లో

## ఘనంగా బోనాల ఉత్సవాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 27):తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టేలా జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ నారాయణ స్కూల్ లో శనివారం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జి ఎం గోపాల్ రెడ్డి,ఏజీఎం రవీంద్రబాబు ముఖ్య అతిథులుగా పాల్గొని బోనాల ప్రత్యేకతను విద్యార్థులకు తెలియజేశారు. ఆషాడ మాసంలో జరిగే బోనాల ఉత్సవాలు పూర్వకాలంలో వర్షాకాలం ఆరంభంలో వచ్చే కలరా, అతిసారం తదితర వ్యాధులు ప్రబలకుండా వేపాకు,పసుపు, కుంకుమలతో అమ్మవారిని పూజించే సంప్రదాయం ఉందని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి బోనాలు, పోతురాజుల వేషధారణలతో అలరించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ఎస్ రవికుమార్, వైస్ ప్రిన్సిపల్ స్నేహ, హరిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### లక్ష్యాలకు అనుగుణంగా సీఎంఆర్‌ను

## నిర్ణీత సమయంలో డెలివరీ చేయాలి

### ★జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూలై 27):లక్ష్యాలకు అనుగుణంగా సీఎంఆర్ ను నిర్ణీత సమయంలో డెలివరీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మిల్లర్లకు సూచించారు.శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆయన సీఎంఆర్ డెలివరీలో ఆలస్యంపై రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిల్లు పట్టిన బియ్యాన్ని (సీఎంఆర్) ఎఫ్.సి.ఐ కి నిర్ణీత సమయంలో చేరవేయడంలో అలసత్వం వహించకూడదన్నారు. 2021-22 ఖరీఫ్ సీజన్ సంబంధించి సీఎంఆర్ ను ఆగస్టు 15 లోపు అందించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా 2022-23 ఖరీఫ్ సీజన్ కి సంబంధించి సెప్టెంబర్ మొదటి వారంలోగా సీఎంఆర్ ను ఇచ్చేలా మిల్లర్లు కృషి చేయాలని తెలిపారు. మిల్లర్లు నిర్ణీత సమయానికి సీఎంఆర్ ను ఇవ్వకపోవడం వల్ల సమయాన్ని పెంచుతూ పోవడం సరి అయిన విధానం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. మిల్లర్ల యాజమాన్యాలు, యూనియన్ నాయకులు కలిసి ఒక్క తాటి పైకి వచ్చి సీఎంఆర్ ను నిర్ణీత గడువులోగా పూర్తి అయ్యేలా చూడాలని ఆయన తెలిపారు. రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల అధికారులు సమిష్టిగా పని చేస్తూ సీఎంఆర్ లక్ష్యాలను అధిగమించాలని ఆయన సూచించారు.జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ లక్ష్యాలకు అనుగుణంగా మిల్లింగ్ అయ్యేలా డిప్యూటీ తహసీల్దారులు తమ కార్యచరణను రూపొందించుకోవాలని ఆయన తెలిపారు. డిప్యూటీ తహసిల్దారులు తమ రోజువారి టూర్ డైరీలలో ఏఏ మిల్లులను సందర్శించారో నమోదు చేయాలని ఆయన సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, జిల్లా మేనేజర్ సుగుణ బాయ్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బాలేశ్వర్ గుప్తా, కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దార్లు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా సూర్య బ్యూరో ఇన్ఛార్జిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- సమాజంలో జనరల్ లిస్టుల పాత్ర కీలకం - బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి

- జర్నలిస్టులను చిన్న చూపు చూడొద్దు - వారి నిఘా నీడలోనే సమాజం నడుస్తుంది - మామిడి మధుసూదన్ రెడ్డి



మొయినాబాద్ మేజర్ న్యూస్ : రంగారెడ్డి జిల్లా బ్యూరో ఇంచార్జ్ గణేష్ పై శుక్రవారం తెల్లవారు జామున దాడికి పాటుపడ్డ దుండుగులను పోలీసులు వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి డిమాండ్ చేశారు శనివారం ఆయన బిజెపి మండల పార్టీ నాయకులతో కలిసి మండల పరిధిలోని ముర్తుజాగూడలో రంగారెడ్డి జిల్లా సూర్య బ్యూరో ఇంచార్జ్ శేరి భాయ్ గణేష్ ఇంటికి వెళ్లి గణేష్ ని వారి కుటుంబాన్ని పరామర్శించారు దాడి ఎలా జరిగింది అన్న విషయాన్ని గణేష్ తో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన గణేష్ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో కుటుంబ సభ్యులకు కుటుంబ సభ్యుల పైన జరిగిన దాడి వెనుక స్థానికంగా కొందరి కుట్ర దాగి ఉన్నట్లు వ్యక్తం చేశారు ప్రభుత్వాల ఉదాసీనత మూలంగా రోజురోజుకు జర్నలిస్టుల పైన దాడులు పేరుతున్నాయి అన్నారు సమాజంలో జర్నలిజం అని వ్యవస్థ ఉంది కాబట్టే ఈరోజు అధికారులు గానీ అన్యాయస్తులు గాని కబ్జాదారులు గాని అవినీతిపరులు గాని అదుపులో ఉన్నాయని అన్నారు చిన్నచూపు చూడొద్దని వారు సమాజానికి చేసే సేవ వెలకట్టలేని ఆయన అన్నారు ప్రతి ఒక కుటుంబంలో ప్రతి ఒక్కరు ఉదయాన్నే లేచి నేను ఎలా సంపాదించాలి నా కుటుంబం కొరకు నేనేం చేయాలి ఏ ఉద్యోగం వెతుక్కోవాలి అని ఆలోచిస్తుంటే జర్నలిస్టులు మాత్రం ఉదయాన్నే లేచి ఎక్కడ ఏం జరుగుతుందో అని ఎవరికి ఏ కష్టం వచ్చినా ఇక్కడ అన్యాయం జరిగిన ఎక్కడ ప్రభుత్వ భూములు కబ్జాకు గురైన నిజాలను నిర్భయంగా రాస్తున్నారు కాబట్టి అధికారులు సైతం రక్షణ వ్యవస్థ సైతం జర్నలిస్టుల నిఘా నీడలో ఉన్నాయన్న భయంతోనే అన్ని రకాల అన్యాయాలు అక్రమాలు కొంతవరకు అదుపులో ఉన్నాయని ఆయన అన్నారు ఎలాంటి జీతాలు రాకుండా రాత్రి పగలు ఎండా వానలు అనకుండా తిరుగుతూ సమాజంలో ఏమి జరుగుతుందో ఉదయాన్నే ప్రజలకు తెలియజేసేందుకు వార్తల సేకరణ కోసం తిరుగుతుంటారు నిజాన్ని నిర్భయంగా వెలికి తీసే జర్నలిస్టుల పైన దాడి చేయడం దారుణం అన్నారు దాడి వెనుక అసలు సూత్రధారులను పోలీస్ శాఖ సమగ్ర విచారణ చేపట్టి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టడంతో పాటు సూర్య జిల్లా బ్యూరో ఇంచార్జ్ గణేష్ ఆయన కుటుంబానికి దుండగుల చేతిలో ప్రాణాని ఉందని ప్రభుత్వం తక్షణమే ఆయనకు ఆయన కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని కోరారు పరామర్శించిన వారిలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మామిడి మధుసూదన్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాష్ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మొర్ర నరసింహారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి తూర్పు మాధవరెడ్డి సుదర్శన్ ఎస్సీ మోర్చా జిల్లా కార్యాలయ కార్యదర్శి బాలకృష్ణ గ్రామ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ ఉన్నారు.

# బహిరంగసభ వేదికగా సి.ఎం రేవంత్‌రెడ్డి ఇర్విన్‌ను కొత్త మండలంగా ప్రకటించాలి

- గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఇర్విన్ కొత్త మండల ఏర్పాటుకై గెజిట్ విడుదల
- వెనుకబాటుకు గురైన ఈ ప్రాంతం కొత్త మండల ఏర్పాటుతో అభివృద్ధ చెందుతుంది
- ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా నియోజకవర్గానికి వస్తున్న సి.ఎం ఇర్విన్ కొత్త మండలాన్ని కానుకగా ఇవ్వాలి : మాడ్గుల మాజీ జడ్‌పిటిసి పగడాల రవితేజ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 27):

ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా కల్వకుర్తి నియోజకవర్గానికి విచ్చేస్తున్న సి.ఎం రేవంత్‌రెడ్డి బహిరంగసభ వేదికగా ఇర్విన్‌ను కొత్త మండలంగా ప్రకటించాలని మాడ్గుల మాజీ జడ్‌పిటిసి పగడాల రవితేజ కోరారు. ఉమ్మడి జిల్లాలో వెనుకబాటుకు గురైన ఈ ప్రాంతం అభివృద్ధి చెందేలా గత ప్రభుత్వ హాయంలో ఇర్విన్‌ను కొత్త మండలంగా ఏర్పాటుచేస్తూ గెజిట్ విడుదల చేసి యేడాదిన్నర కావస్తున్నా నేటికి కొత్త మండల ఏర్పాటుప్రక్రియ ముందుకుసాగడం లేదని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలో శనివారం మాజీ జడ్‌పిటిసి రవితేజ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ఇర్విన్‌ను కొత్త మండలంగా ఏర్పాటుచేస్తే ఇర్విన్‌తో పాటు సమీప గ్రామాలు, తాండాలకు మౌళిక వసతులు ఒనగూడి అభివృద్ధికి నోచుకుంటుందని తెలిపారు. కల్వకుర్తిలో బహిరంగసభ వేదికగా ముఖ్యమంత్రి ఇర్విన్‌ను కొత్త మండలంగా ప్రకటించి ఈ ప్రాంత ప్రజలకు కానుకగా ఇవ్వాలని మాజీ జడ్‌పిటిసి రవితేజ విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి : కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె రేణురెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 27) : కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె రేణురెడ్డి అన్నారు. శనివారం గట్టుప్పలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రేణురెడ్డి మాట్లాడుతూ సామాన్య కార్యకర్తగా, జిల్లా పరిషత్ సభ్యులుగా ప్రస్థానం మొదలుపెట్టి రాజకీయంలో తనదైన శైలిలో ప్రజలను మేప్పించి రాజకీయ ఒడిదుడుకులను ఎదుర్కోంటు రాజకీయంగా అంచలంచలుగా ఎదిగి దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు గఢించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేడు కల్వకుర్తి ప్రాంతానికి వస్తున్న సందర్భంగా కార్యకర్తలు, అభిమాన్యులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆన పిలుపునిచ్చారు. హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై కొట్ర జంక్షన్ దగ్గర నిర్మాణమైన కీర్తిశేషులు, మాజీ కేంద్ర మంత్రివర్యులు సూదిని జైపాల్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ, కల్వకుర్తి పట్టణంలో బిఎస్ఎన్ఎల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభకు ముఖ్యమంత్రి హాజరు కానున్నట్లు రేణురెడ్డి తెలిపారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, సిడబ్ల్యూ ప్రత్యేక ఆహ్వానితులు ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీచందర్‌రెడ్డి హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. అదిక సంఖ్యలో కార్యకర్తలు, అభీమానులు, నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని రేణురెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, శంకర్, మచ్చేందర్, శివకుమార్, పవన్ వాల్మీకి, దేశమోని రాములు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణానికి ఉప్పల వెంకటేష్ సహకారం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 27) : మండల పరిదిలోని చౌదర్ పల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో పూర్తి ఇండ్ల నిర్మాణం, అసంపూర్తి ఇండ్లు నిర్మాణంలో భాగంగా గ్మానికి చెందిన నిరుపేద కాలే కిరణ్ తండ్రి రాములు ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, మాజీ మిషన్ భగీరథ వైస్ ఛైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పిటిసి, ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా సిమెంట్, సీకులు అందజేయడం జరిగింది. నత ఇంటి నిర్మాణం కోసం చేయ్యూత అందించిన ఉప్పల వెంకటేష్‌కు కాలే కిరణ్, అతని కుటుంబ సభ్యులు, ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో చౌదర్ పల్లి మాజీ ఎంపీటీసీ పెంటమ్మ తనయుడు రామస్వామి, వెంకటేష్ మిత్రమండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరమార్శించిన ఉప్పల వెంకటేష్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 27) : మండల కేంద్రానికి చెందిన గుండె మోని నరసింహ శనివారం మృతి చెందడం జరిగింది. నరసింహ మృతి విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ ఛైర్మెన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, తలకొండ పల్లి మాజీ జడ్పిటీసి ఉప్పల వెంకటేష్ బాదిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు బాదిత కుటుంబానికి తన ట్రస్టు సహకారంతో 3వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత జోతయ్య, సింగిల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ యాదవ్, మాజీ వార్డ్ సభ్యులు ఈశ్వర్ , యాదయ్య, రవి కుమార్, దశరథం, సజు పాషా, పాండు యాదవ్, జంగయ్య, కుమార్, రాజు, నారాయణ, రవితేజ, వెంకటేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మెదడు వ్యాపు వ్యాధికి టీకాలు తప్పనిసరి

## మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజ్యలక్ష్మి



యాచారం మేజర్ న్యూస్ (జులై 27): దోమ కాటుతో వచ్చే వ్యాధులలో మెదడు వ్యాపు వ్యాధి యాచారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ రాజలక్ష్మి అన్నారు. శనివారం యాచారం మండలంలోని అన్ని అంగన్వాడి సెంటర్లలో 965 మంది పిల్లలకు జేఈఈ వ్యాక్సిన్ ఇవ్వడం జరిగింది. ప్రతి ఒక్కరూ ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్లను సంప్రదించాలని కోరారు. దోమలు పందులను కుట్టితేనే తర్వాత మనుషుల కూడా మెదడు వ్యాపు వ్యాధి వస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి చుట్టూ పరిసరాల పరిశుభ్రత ను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సువర్ణ, ఆశా వర్కర్ మాదరగౌని రమాదేవి, పోలే మమత అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి గుడి లో హుండీ దొంగలించిన వ్యక్తి రిమాండ్



కేశంపేట్ మేజర్ (న్యూస్ 27) : కేశంపేట్ గ్రామం లోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడిలో హుండీ జులై 9 వ, తేదీ రాత్రి సమ యంలో గుర్తు తెలియని వ్యక్తి హుండీ తాళం పగలగొట్టి దొంగిలించాడని ఆలయ పూజారి దిద్యాల బ్రహ్మచారి జూలై 10వ తేదీ ఫిర్యాదు మేరకు కేశంపేట్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి నేర పరిశోధన చేసి అట్టి దొంగిలించిన వ్యక్తిని రెండు వారాల్లో పట్టుకున్నారు. అతని పేరు పెరుమాళ్ళ నరసింహ తండ్రి రాజయ్య నివాసం మంగళ గూడెం శనివారం రిమాండ్ కు పంపించినట్లు కేశంపేట ఎస్సై రాజ్ కుమార్ తెలిపినారు.

# స్విగ్గి బ్యాగులో గంజాయి తరలిస్తున్న యువకులు అరెస్ట్

- ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.నవనీత రెడ్డి
- రూ. 17లక్షల విలువైన గంజాయి పట్టివేత
- ఎక్సైజ్ పోలీసుల అదుపులో నిందితులు

మేడ్చల్, మేజర్ న్యూస్ (జూలై 27) :స్విగ్గి బ్యాగులో గంజాయి తరలిస్తున్న యువకులను అరెస్ట్ చేసిన సంఘటన మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. నవనీత రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా వెంకటాపురం గ్రామానికి చెందిన విద్యార్థి సుతారి గుణశేఖర్(22), ఖమ్మం జిల్లా కొనిజెర్ల గ్రామానికి చెందిన విద్యార్థి చల్లమల్లి శరత్(23)లు శుక్రవారం మధ్యాహ్నం స్విగ్గి బ్యాగులో గంజాయి తరలిస్తున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం ప్రకారం మేడ్చల్ చెక్ పోస్ట్ వద్ద నిర్వహించిన తనిఖీలలోపై వారి వద్ద ఉన్న 8.6 కేజీల ఎండు గంజాయితో పాటు రెండు సెల్ ఫోన్లు, స్కూటీ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని విచారించగా నల్గొండ జిల్లా బోయగూడకు చెందిన మరో విద్యార్థి అవిశెట్టి అభిరాం (21), నల్గొండ జిల్లా లింగోజిగూడకు చెందిన విద్యార్థి ఎర్ర ఆదిత్య(22) లతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సీలేరు నుంచి ప్రైవేటు వాహనంలో 40 కిలోల గంజాయిని తీసుకువచ్చి కరీంనగర్ జిల్లా వేములవాడలోని వ్యాపారి కటికెల వినయ్(24) ఇంట్లో నిల్వ ఉంచి అతడు నిర్వహించే కబాబ్ సెంటర్ కేంద్రంగా ఇంజినీరింగ్ విద్యార్థులకు గంజాయి విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో పోలీసులు వినయ్, ఆదిత్యలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 4.4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 13 కేజీల గంజాయి



గంజాయి తరలిస్తున్న నిందితులతో ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.నవనీత రెడ్డి, సిబ్బంది.

స్వాధీనం చేసుకున్న పోలీసులు హా గంజాయివిలువ రూ. 17 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. దీంతో పాటు గత రెండు రోజుల క్రితం గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో దాడులు నిర్వహించి కార్తీక్, అరుణ్ బాబు, కమల్ అనే ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి నాలుగు కిలోల గంజాయి, రెండు వాహనాలు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.నవనీత రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం

- కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (జులై 27)ః దోమ మండలపరిధిలో ని మోత్కూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఎడ్ల అంజిలమ్మ అనారోగ్యంతో శుక్రవారం సాయంత్రం మరణించారు. ఈ విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి ఆర్థిక సాయం అందించి కుటుంబ సభ్యులను పరామర్శించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ. ఈ కార్యక్రమంలో మల్లయ్య, చెన్నయ్య,ఆనంద్, మొగులయ్య, మహేష్, రాములు, ఆనంద్, కుటుంబం గ్రామస్తులు పాల్గొన్నారు.

# దాన కిషోర్, విపి. గౌతంలను మర్యాద పూర్వకంగా కలిసిన అదనపు కలెక్టర్ రాధికా గుప్తా



మేడ్చెల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 27)ః మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఐ. ఏ. ఎస్ ను, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ వి పి.గౌతం లను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ఐ.ఏ.ఎస్. మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రాధికా గుప్తా పుష్ప గుచ్ఛాలు అందజేశారు.

# తెరుచుకున్న ప్రభుత్వ పాఠశాలు

- సూర్య దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన డీఈఓ
- పాఠశాలను సందర్శించి వివరాలు సేకరించిన ప్రత్యేకాధికారి వసంతలక్ష్మి

సూర్య ఎఫెక్ట్

మేడ్చల్ మేజర్ న్యూస్ (జూలై 27) :మేడ్చల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను బోధించడానికి ఉపాధ్యాయులు లేక "ప్రభుత్వ పాఠశాలలో కుంటుపడుతున్న విద్యాబుద్ధులు" అనే శీర్షికతో శనివారం సూర్య దినపత్రికలో ప్రచురితమైన కథనం పాఠకులకు విధితమే. ఈ కథనాన్ని పరిశీలించిన జిల్లా విద్యాధికారి విజయ కుమారి సూర్య దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ లింగాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం తన విధులకు గైర్హాజరైన విషయంపై విచారణ చేస్తున్నామని సదరు ఉపాధ్యాయుడికి నోటీసు అందజేస్తామని ఆమె పేర్కొన్నారు. అనంతరం గ్రామ ప్రత్యేకాధికారి ఎంపీడీవో వసంతలక్ష్మి శనివారం ఉదయం పాఠశాలను సందర్శించి సూర్య దినపత్రికలో ప్రచురితమైన కథనంపై పాఠశాల



పాఠశాలను సందర్శించి వివరాలు సేకరించిన ప్రత్యేకాధికారి వసంతలక్ష్మి

ఉపాధ్యాయున్ని అడిగి వివరాలు తెలుసుకున్నారు. మరోసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శాంతి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పాల్గొన్నారు.

# గృహ ప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్న బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



బషీరాబాద్ మేజర్ న్యూస్ (జులై 27)ః
బషీరాబాద్ మండలంలోని బొజ్యా నాయ క్ తాండలో యువ నాయకుడు సునీల్ నాయక్ గృహ ప్రవేశ కార్యక్రమంలో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనతో పాటు తాజా మాజీ సర్పంచ్ శాంతి, ఇతర కార్యకర్తలు నాయకులూ పాల్గోన్నారు.

# కథక్ అంజుబాబుకు గౌరవ డాక్టరేట్ ప్రదానం

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :
దేశ సమగ్రత అభివృఎద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని కెనడా మాంట్రియల్ సిటీ కన్సులేట్ జనరల్ డా. జానీస్ మార్బియ అన్నారు. భారతదేశం అభివృఎద్ధి లక్ష్యంగా ముందుకు దూసుకెళుతున్నదని ప్రశంశించారు. బుధవారం న్యూఢిల్లీలోని హోటల్ సామ్రాట్ లో అమెరికా మేరీల్యాండ్ కు చెందిన సౌత్ వెస్ట్రన్ అమెరికన్ యూనివర్సిటీ స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. భారతదేశం నుంచి వివిధ రంగాల్లో దశాబ్దాలుగా విశేష కృఎషి చేస్తున్న ప్రముఖులను గుర్తించి గౌరవ డాక్టరేట్, యూనివర్సిటీ మెడల్ ప్రదానం చేసి అభినందించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ జానీస్ మార్బియ మాట్లాడుతూ భారతదేశంలో ప్రతిభా సంపదకు కొదవలేదన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ గజల్ గాయని పద్మశ్రీ పెనాజ్ మసాని మాట్లాడుతూ అమెరికా యూనివర్సిటీ ప్రత్యేకంగా భారతీయ ప్రతిభ ను గుర్తించి గౌరవించే సంప్రదాయం స్ఫూర్తినిస్తున్నదని అభినందించారు. ఈ కార్యక్రమంలో నేపాల్ కన్సులేట్ జనరల్ ఎం.జయ ప్రకాష్ శర్మ, యూనివర్సిటీ ట్రస్టీ డా. కె.ఎల్. కంజు, ఎనర్జీ ఇంటర్నేషనల్ చైర్మన్ లయన్ డా.గౌరవ్ గుప్తా, సీనియర్ జర్నలిస్ట్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు. కథక్ నాట్య రంగంలో ఐదు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న నాట్య గురు ఎర్రంశెట్టి అంజుబాబు ను గౌరవ డాక్టరేట్, గోల్డ్ మెడల్ తో సత్కరించారు. గౌరవ డాక్టరేట్ స్వీకరించిన వారిలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన సీనియర్ పాత్రికేయులు శాఖమూరు శ్రీనివాస్ ప్రసాద్, తమిళనాడు నుంచి శాస్త్రవేత్త కె. రాధాకృఎష్ణన్, ముంబై నుంచి ప్రొఫెసర్ ఎల్. మీనాక్షి, ఢిల్లీ నుంచి జెమాలజిస్టి కాంచన బెనర్జీ తదితరులు ఉన్నారు. అలాగే ఇండియా లో జాతీయ మీడియా లో సేవలు అందిస్తున్న పాత్రికేయులు అభినవ్ చతుర్వేది (ముంబై టైమ్స్), ప్రియాంక రాయ్ (ఇండియా టివి), రిచా శర్మ (ఇండియా టుడే), అంజలి ముద్గల్ (ఇండియా న్యూస్), టివి నటుడు నశీర్ అబ్దుల్లా లను యూనివర్సిటీ ఎక్స్ లెన్స్ పురస్కారాలతో సన్మానించారు.

# టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సన్మానం



బొంరాస్ పేట, మేజర్ న్యూస్ (జూలై 27): బొంరాస్ పేట మండల పరిధిలోని లింగంపల్లి పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ ఉపాధ్యాయులు వడ్ల గోపాల్‌ను యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు పూలమాలలు, శాలవాలతో సన్మానించారు. అధ్యక్షులు గౌరారం గోపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు గోపాల్ 28 ఉపాధ్యాయ సర్వీసులో ఎంతో మందికి విద్యా బుద్దులతో వారి ఉన్నతికి కృషి చేశారాని కొనియాడారు. విశ్రాంత జీవితంలో మరింత విద్యార్థులకు సేవ చేస్తూ సామాజిక చైతన్య కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో, యుటిఎఫ్ నాయకులు నడిమింటి మల్లేష్, ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్, రహీం, అలీమొద్దీన్, లక్ష్మి, ఆర్. మల్లికార్జున్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సమస్యల కారణంగా జన్మదిన వేడుకలకు దూరం

నియోజకవర్గ ప్రజల ప్రేమభిమానాలకు ధన్యుని
ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :
ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలు,అభిమానుల,పార్టీ నాయకులమరియు కాలనీ సంక్షేమ సంఘు అధ్యక్ష,కార్యవర్గ సభ్యుల ప్రేమాభిమా నాలకు ధన్యుణ్ణి అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దీవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. గత 32 సంవత్సరాలుగా నన్ను మీ ప్రేమాభిమా నాలతో ఆదరించి, అభిమానించి ప్రతిసా రి నా పుట్టినరోజుకు వచ్చిఆశీర్వదించి, అభిమానిస్తున్నందుకు ఇంతటి అభిమానా న్ని చేరగొన్నందుకు సర్వతా కృఎతజ్ఞతుడై ఉంటాను.ఇంతటి అభిమా నాన్ని చురగొనందుకు ఇది నా పూర్వజన్మ సుకృఎతంగా భావిస్తాను. మీ రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిది.

# క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగే విద్యార్థులు ఉన్నతస్థానాలకు చేరుతారు

★ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన చరణ్‌తేజ, అఖిల,సిఓసి, ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన విద్యార్థుల అభినంధన కార్యక్రమంలో మాడ్గుల మండల ఇంచార్జ్ విద్యాధికారి సర్దార్‌నాయక్





మాడ్గుల, మేజర్‌న్యూస్ ( జూలై 27): క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగే విద్యార్థులంతా ఉన్నత స్థానాలకు చేరుకుంటారని మాడ్గుల మండల ఇంచార్జ్ విద్యాధికారి సర్దార్‌నాయక్ అన్నారు. విద్యార్థుల్లో చదువు, శాస్త్రసాంకేతిక రంగాల పట్ల మక్కువ, దేశభక్తిభావాల పెంపుకు ఇర్విన్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు స్థానక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ప్రోత్సాహం అందిస్తుండడం అభినంధణీయమని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం ఇర్విన్ జిల్లాపరిషత్‌లో గత యేడాది పదవతరగతి పూర్తిచేసి బాసర ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన ఇర్విన్ తాజా మాజీ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యాయాదవ్ చిన కుమారుడు రాజమోని చరణ్‌తేజ, మరో విద్యార్థినీ అఖిల అదే విధంగా ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన 22మంది విద్యార్థినీ, విద్యార్థులతో పాటు సిఓఇకి ఎంపికైన విద్యార్థులకు శనివారం పాఠశాల ఆవరణలో అభినంధన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వతాలు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ఎంఇఓ సర్దార్‌నాయక్, వందేమాతరం ఫౌండేషన్ ప్రతినిధులు భట్టు నర్సిరెడ్డి, రవీందర్ , శృతిలయ కల్చరల్ అకాడమి చైర్మన్ దార్ల చిత్తరంజన్‌దాస్, కాగ్నిజెంట్ ప్రతినిధులు కార్తీక్, సంపత్ హాజరయ్యారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వతాలు మాట్లాడుతూ గత విద్యా సంవత్సరం పాఠశాల విద్యార్థులు సాధించిన విజయాలను వివరించారు. అనంతరం ట్రిబుల్ ఐటిలో సీటు సాధించిన చరణ్‌తేజ, అఖిల, ఎన్ఎంఎంఎస్, సిఓఇలకి ఎంపికైన విద్యార్థులకు తాజా మాజీ సర్పంచ్ పుష్పలతజంగయ్యాయాదవ్ సహకారంతో సమకూర్చిన జ్ఞాపికలను ఎంఇఓ సర్దార్‌నాయక్ అందజేసి అభినందించారు. అనంతరం పాఠశాల నుండి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు పులికంటి మొగులయ్య, ఇతర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను అదే విధంగా బదిలీపై పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు నందన, అర్చన, శ్రీలక్ష్మి, సునీత, సరళాదేవి, శైలజ, కరుణాకర్‌రెడ్డి, బాలునాయక్, గణేష్, మొగులయ్య విఘ్నేశ్వర్, నాగేష్, అనిత, సుధారాణి, ముత్యపురెడ్డి , వెంకటయ్య, నాగమణి, జగన్, బిక్షపతి, సుజాత, విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రాంతంలో బోనాల పండుగ సంప్రదాయానికి ప్రతీక

★బడంగ్పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్, హై స్కూల్ పాఠశాలలో ఘనంగా బోనాలు ఉత్సవాలు





బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 27): బడంగ్పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్, హై స్కూల్ పాఠశాలలో బోనాల సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థులందరూ రంగురంగుల దుస్తులు ధరించి బోనం ఎత్తుకొని అమ్మవారికి ఊరేగింపుగా వెళ్లి బోనాన్ని సమర్పించారు. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప హాజరై ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ ప్రాంతంలో అత్యంత వైభవంగా జరుపుకునే పండగ ఈ బోనాల పండుగని, బోనాల పండుగ తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక గా నిలుస్తుంది అన్నారు. అందరి పైన అమ్మవారు తమ కరుణాకటాక్షాలు కురిపించాలన్నారు. పాఠశాల వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... అత్యంత శక్తివంతమైన అమ్మవారిని బోనాల సందర్భంగా పూజించుకొని తరించడం చాలా అదృష్టం అన్నారు. విద్యార్థులు అందరూ బోనం ఎత్తుకొని పోతురాజుల సమక్షంలో బడంగ్పేట్ లోని అమ్మవారికి బోనాలను సమర్పించి తమ కోరికలను విన్నవించుకున్నారు. హై స్కూల్ ప్రిన్సిపాల్ రాముడి సంతోష్, ఇన్చార్జి రేఖా సాగర్ వడి బియ్యం పట్టు వస్త్రాలు సమర్పించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల భానూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చేసుకోవాలి

★తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో అవగాహన




కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 27): పరిసరాల పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు అవగాహన కల్పించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని దెబ్బడగూడ గ్రామంలో పౌరసంబంధాల శాఖల ఆధ్వర్యంలో పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సీజనల్ వ్యాధులు వ్యాప్తిస్తున్నందున తగిన జాగ్రత్తలు వహించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో ఏ.అనిల్,జి. లింగా శ్రీనివాస్, ఎల్.నిఖిలేశ్వర్, జి.ఈశ్వర్, జి.సంతోష్, ఎం.రాజేశ్వరి, వసంత లక్ష్మి, టి.సునిత,ఎం.జ్యోష్ణ, సత్యావాణి, కరుణ, ఎల్.దీక్షిత, కే.అపూర్వ,అమూల్య, జి.సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోత్స్న



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జూలై 27 ) :పోషకాహారంతోనే సంపూర్ణఆరోగ్యం అని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోత్స్న అన్నారు. శనివారం కొందుర్గు మండల పరిధిలోని ముట్పూర్ ఉత్తరాస్‌పల్లి ,బైరమ్‌పల్లి,రేగడిచిల్కమర్రి, మహదేవ్‌పూర్, టేకులపల్లి గ్రామాలలోని అంగన్‌వాడి కేంద్రంలో ఈసిసిఈ డే అంగన్‌వాడి టీచర్ అనురాద ఆద్వర్యంలో జరుపుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅథిధిగా హాజరై మాట్లాడుతూ... నేటి బాలలే రేపటి పౌరులు గా అంగన్‌వాడి చిన్నారులను తీర్చిదిద్దే బాద్యత అంగన్‌వాడి టీచర్లదే అని అన్నారు. ఆటపాటలతో, విద్యను కూడా చిన్నారులకు నేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శారదమ్మ, శారద, వినోద, బారతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గోన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేత...



మణికొండ, మేజర్ న్యూస్(జులై 27)ః మణికొండ మున్సిపల్‌లోని పుప్పాలగూడ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు శనివారం మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కొరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పురుషోత్తం, లక్ష్మీనారాయణ, అహ్మద్ షాఖాన్, నాయకులు ముత్యాలు, నరేష్, కిరణ్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాంగ్య నాయక్ మరియు ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం

మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 27) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చొరవతో పని చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ వెల్లడించారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని వెల్లడించారు. శనివారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని రూ. 40 లక్షల వ్యయంతో యాదవ్స్, గుల్లకడి గ్రేవ్‌యాడ్ బాత్‌రూమ్‌లు, కాంపౌండ్‌వాల్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మెన్ కౌన్సిలర్ లంలక పద్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రవీణ్‌రెడ్డి, వరదయ్య పంతులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, మాజీ వార్డు సభ్యులు లక్ష్మణ్, రవి, సత్తన్న, సతీష్, జంగన్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుద్దాం : ఎంపీడీవో శైలజారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై 27): ప్రతి ఒక్కరం మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుద్దామని ఎంపీడీవో శైలజారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గంగారం గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శైలజా రెడ్డి మాట్లాడుతూ.... మొక్కలు మానవాళి మనుగడకు ఎంతో దోహదచేస్తాయని, భవితరాలకు భవిష్యత్ అందిస్తామని తెలిపారు. మొక్కలు నాటి వాటిని కాపాడుకోవాలని అన్నారు. మొక్కలు నాటి వదిలేయకుండా చుట్టు కంచే ఏర్పాటు చేయాలని తెలిపారు. చెట్లు మనుషులకు ప్రాణవాయువును అందిస్తూ పర్యావరణాన్ని కాపాడుతాయని తెలిపారు. చెట్లు అందరించిపోతే ఉష్ణోగ్రతలు పెరిగి జీవుల మనుగడ కు సమస్యలు ఎదురవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో పరిమళ, టి ఏ మహేందర్,పంచాయితి కార్యదర్శి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బ్లూ క్రాస్ సంస్థను సందర్శించిన గండిపేట్ మండల మున్సిపల్ కమిషనర్లు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 27) : వీధికుక్కల బెడద నుంచి కాపాడటంలో భాగంగా డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు పలు మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పోరేషన్‌ల కమిషనర్లు జూబ్లీహిల్స్‌లోని బ్లూ క్రాస్ సంస్థను సందర్శించారు. ఈ మేరకు బ్లూ క్రాస్ సంస్థ ఫౌండర్, చైర్మెన్ అమల అక్కినేని కుక్కల స్టిరిలైజేషన్, గ్రూమింగ్ విధానాన్ని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో గండిపేట్ మండల మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# సీపీఆర్‌ను ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలి

● ప్రాణ నష్టాన్ని నివారించాలి

● జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ఐ.ఏ.ఎస్.




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 27)ః సీపీఆర్ ను ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని, కార్డియాక్ అరెస్ట్, ఆకస్మిక గుండెపోటు అధికంగా సంభవిస్తున్న ఈ తరుణంలో ప్రజలు సీపీఆర్ తో ప్రాణ నష్టాన్ని నివారించవచ్చని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాధికా గుప్తా ఐ.ఏ.ఎస్ అన్నారు. శనివారం కలెక్టరేట్ ప్రాంగణం లో సీపీఆర్ పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: టి. రఘునాథ స్వామి అధ్యక్షతన విజయవంతంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మాజీ రాష్ట్రపతిఏపీజే డాక్టర్: అబ్దుల్ కలాం జ్ఞాపకార్థం సీపీఆర్ (నేషనల్ కార్డియో పలమనరీ రెసస్కిటేషన్) (పునర్జన్మ) దినోత్సవంపై.. అవగాహన కార్యక్రమం మనకెంతో ఉపయోగపడుతుందని అన్నారు.మన కళ్ల ముందే కొందరు సడెన్ కార్డియాక్ అరెస్ట్, గుండెపోటుతో ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు చూస్తూనే ఉన్నామని తెలిపారు. సడెన్ కార్డియాక్ అరెస్ట్, హార్ట్ అటాక్ రెండూ ఒకటేనని చాలా మంది అనుకుంటారు. కానీ, వైద్య నిపుణులు చెబుతున్న దాని ప్రకారం, అవి రెండూ వేరని స్పష్టం చేశారు. సడెన్ కార్డియాక్ అరెస్ట్ అంటే అనుకోని ప్రమాదాలు, దుర్ఘటనలు జరిగినప్పుడు మనిషి సైకలాజికల్ గా షాక్ గురవుతారు. ఆ క్రమంలో హృదయ స్పందనలో తేడా వచ్చి గుండె కొట్టుకోవడం ఆగి పోతుందని తెలిపారు.ఆ సమయంలో మనిషికి స్పందన ఉండదని, శ్వాస ఆగిపోతుంది తెలిపారు. అలాంటప్పుడు గుండె కొట్టుకునేలా ఛాతి మీద పదే పదే ఒత్తిడి చేయడం, నోటి ద్వారా కృత్రిమ శ్వాస అందించడంతో గుండె, ఊపిరితిత్తులు తిరిగి పని చేస్తాయని తెలిపారు. దానినే సీపీఆర్ అంటారని, దీన్ని తెలుగులో హృదయ శ్వాస పునరుద్ధరణ అంటారని అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ఐ.ఏ.ఎస్. పేర్కొన్నారు.



**సీపీఆర్ చేసేందుకు చదువు, మెడికల్ పరిజ్ఞానం వయస్సు అవసరం లేదు:**

డిఎం హెచ్వో..జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: టి.రఘు నాథ స్వామి మాట్లాడుతూ...ఒకొక సారి జిమ్ చేస్తూ, పనులు చేస్తూ, డ్యాన్స్ చేస్తూ, నడుస్తూ కొంత మంది ఒక్కసారిగా పడిపోవడం, ప్రాణాలు కోల్పోవడం వంటి వీడియోలు సోషల్ మీడియాలో, టీవీల్లో చూస్తున్నామని తెలిపారు. ఆ సమయంలో సీపీఆర్ చేస్తే వారి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు. దేశంలో రోజుకు 4 వేల సడెన్ కార్డియాక్ అరెస్ట్ లు జరుగుతున్నాయని, అందులో 90 శాతం మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయని ఆయన వెల్లడించారు. ప్రాణాపాయంలో ఉన్న వారికి సీపీఆర్ చేసేందుకు చదువు, మెడికల్ పరిజ్ఞానం, వయస్సుతో సంబంధం లేదని ఎవరైనా సీపీఆర్ చేసి ప్రాణాన్ని కాపాడవచ్చని తెలిపారు.సీపీఆర్ పై ప్రతి వ్యక్తి అవగాహన పొందడం ఎంతో అవసరమని అన్నారు.సీపీఆర్ ను చేసి 108 అంబులెన్స్ కి కాల్ చేస్తే ప్రతి పది మంది లో ఐదుగురి ప్రాణాలు కాపడవచ్చని తెలిపారు.జనాభాలో సీపీఆర్ పై 98 శాతం అవగాహన లేదని అది ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని దాని వలన జనాభా 7 శాతం మంది ప్రజలు ప్రాణాలు కాపడవచ్చని పేర్కొన్నారు. అందుకే ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ను వివరించారు.జిల్లా కలెక్టరేట్ సుముదాయం లో పని చేసే వారికి సీపీఆర్ పై మాస్టర్ ట్రైనర్స్ తో విచ్చేసిన అందరికి ఒక రోజు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో..వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించే చర్యలు చేపట్టాలి

● ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్



మొక్కలు నాటుతున్న దృశ్యం.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 27)ఃప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే చర్యలు చేపట్టాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్ అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ భారతమ్మతో కలిసి ఆయన మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కలు ప్రతి ఒక్కరికి ప్రాణవాయువు అని పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మొక్కలు నాటడం ముఖ్యం కాదని, వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అవి పెరిగి పెద్దయ్యేంతవరకు కాపాడుకోవడం ముఖ్యమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆంజనేయులు, మాజీ ఉప సర్పంచ్ వెంకటయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రాములు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, గ్రామస్తులు గోపాల్, దస్తయ్య, శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారాను తయారు చేసిన, విక్రయించిన కఠిన చర్యలు

● పెద్దేముల్ ఎస్ఐ కె.గిరి ● తట్టేపల్లిలో

నాటు సారాను స్వాదీనం చేసుకున్న పోలీసులు



నాటు సారాను స్వాదీనం చేసుకున్న దృశ్యం.

పెద్దేముల్,మేజర్ న్యూస్ (జూలై27)ఃనాటు సారాను తయారు చేసిన,విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని పెద్దేముల్ ఎస్ఐ కె.గిరి హెచ్చరించారు. శనివారం వికారాబాద్ జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని తట్టేపల్లి గ్రామ శివారులో జాదవ్ చందర్ అనే వ్యక్తి తన పొలంలో రహస్యంగా నాటు సారా తయారు చేస్తున్నాడు అనే పక్కా సమాచారంతో వికారాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీస్ లు మరియు పెద్దేముల్ ఎస్ఐ గిరి మరియు సిబ్బంది కలిసి సంయుక్తంగా దాడి చేయగా సుమారు 15 లీటర్ల నాటు సారా ను మరియు నవసగరం స్వాధీనం చేసుకొని 2 బ్యాలర్ల లో నిల్వ ఉంచిన సుమారు 150 లీటర్ల బెల్లం పానకం ను స్వాధీనం చేసుకొని, చందర్ అనే వ్యక్తి పై పెద్దేముల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు.

## ప్లాంటేషన్‌లను తనీఖీ చేసిన

చార్మినార్ సర్కిల్ అటవీ సంరక్షణాధికారి ఎస్.రాంబాబు



మాట్లాడుతున్న అటవీ సంరణాధికారి రాంబాబు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూలై27)ః వికారాబాద్ జిల్లాలో గల 2024 సంవత్సరానికి సంబంధి ంచిన ప్లాంటేషన్‌లను శనివారం నాడు చార్మినార్ సర్కిల్ అటవీ సంరక్షణాధికారి ఎస్. రాంబాబు తనీఖీ చేశారు.అందులో భాగంగా వికారాబాద్ రేంజ్ పరిధిలోని తిప్పాపూర్ రిజర్వు ఫారెస్ట్ లోని 20 హెక్టార్ల ఎస్.ఎం.ఎం. ప్లాంటేషన్, పరిగి రేంజ్ పరిధిలోని మిట్టకోడూర్ రిజర్వు ఫారెస్ట్ లోని 10 హెక్టార్ల ఎస్.ఎం.ఎం. ప్లాంటేషన్ మరియు జాఫర్ పల్లి లోని అర్బన్ ఫారెస్ట్ పార్కును తనికీ చేశారు.ఈ తనీఖీలో వికారాబాద్ జిల్లా అటవీశాఖ అధికారి జి.జ్ఞానేశ్వర్, వికారాబాద్ రేంజ్ అధికారి కె. శ్యాం కుమార్, పరిగి రేంజ్ అధికారి ఎం.డి. అబ్దుల్ హై, సంబంధితసెక్షన్ అధికారులు, బీట్‌అధికారులు పాల్గొన్నారు.

## ధూమ్ ధం గా జరుపుకున్న శుభ ప్రద్ పటేల్ జన్మ దిన వేడుకలు

★ నోట్ బుక్స్ పంపిణీ చేసిన ట్రస్ట్ మెంబర్స్



అన్నదానం చేస్తున్న దృశ్యం

తాండూరు మేజర్ న్యూస్ (జూలై 27)ః రాష్ట బీసీ కమిషన్ మెంబర్ శుభ ప్రద్ పటేల్ జన్మ దిన వేడుకలను తాండూరులో శనివారం నాడు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలు పటేల్ అభిమానులు, ట్రస్ట్ మెంబర్స్, మిత్రుల అధ్వర్యంలో జరుపుకున్నారు ఆత్మీయుల మధ్య పటేల్ కేక్ కట్ చేసి వచ్చిన వారికీ విషెస్ చెప్పిన వారికీ ధన్యవాదాలు చెప్పారు. తమ జన్మ దిన సందర్భంగా స్థానిక బద్రేశ్వర దేవాలయం, రసూల్ పూర్ అనుమన్ దేవాలయంలో తన సతీమణితో పాటు కుటుంబ సభ్యుల తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మెంబర్స్ బాను, విజయ్, సురేష్, హరీష్, నేతలు శివకుమార్, లక్ష్మణ్, చారి, అనిల్ గౌడ్ వినోద్, చందు శ్రవణ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



## నేడు పాఠశాల భవనం ప్రారంభం...

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి

కుల్కచర్ల, మేజర్ న్యూస్(జులై27):ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి అన్నారు.మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ...మండల పరిధిలోని పీరంపల్లి గ్రామంలో నూతన పాఠశాల భవనాన్ని ప్రారంభించేందుకు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి హాజరవుతున్నాడని ఆయన తెలిపారు. పాఠశాలల బలోపేతానికి మహిళా సంఘాల సహకారాల తీసుకుంటున్నామని,వారికే విద్యార్థిని విద్యార్థులకు స్కూలు యూనిఫాం కుట్టేందుకు వారికి అవకాశం కల్పించామని, రాబోయే రోజులలో కూడా మహిళా సంఘాల భాగస్వామ్యం చేస్తామని ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## జిల్లా ఎస్పీని కలిసిన ఆర్‌బిఓఎల్ సంస్థ అధినేత శ్రీనివాస్ రెడ్డి

● మర్యాదపూర్వకంగా కలిసిన బియస్ఆర్



ఎస్పీ నీ సన్మనిస్తున్న శ్రీనివాస్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (జూలై 27)ః తాండూరుకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మరియు ఆర్‌బిఓఎల్ సంస్థ అధినేత బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి శనివారం నాడు వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. తాండూరు లో ఇటీవల నకిలీ కరెన్సీ నోట్ల ముఠాను పట్టుకోవడం, ఇతర అక్రమ దందలకు కళ్లెం వేయడంతో పాటు శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయడంతో శ్రీనివాస్ రెడ్డి ఎస్పీ నారాయణ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం తాండూరు ప్రాంతం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని శ్రీనివాస్ రెడ్డి ఎస్పీ నారాయణ రెడ్డి నీ కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ కి పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు.

# ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి



-రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షులు కలకొండ కాంతయ్య
-ఉపాధి పథకంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మోదీ ప్రభుత్వం
-సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 27) : ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షులు కలకొండ కాంతయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు. చేవెళ్లలోని అంబేద్కర్ భవన్‌లో శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బీకేఎంయు జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎన్నికల సమయంలో ఉపాధి కూలీలకు ప్రతివారం డబ్బులు ఇచ్చేవారని, ఎన్నికల తర్వాత 7వారాలవుతున్న కూలీలకు డబ్బులు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారిన వ్యవసాయ కార్మికుల బతుకులు మారడం లేదన్నారు. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రోజురోజుకు ఉపాధి పథకాన్ని నిర్వీర్యపరుస్తుందని మండిపడ్డారు. ఉపాధి చట్టాన్ని రక్షించుకోవడం కోసం మరో ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. అనంతరం 23మందితో కౌన్సిల్ కమిటీ ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా జె.అంజయ్య, ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య, కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఎస్.లక్ష్మయ్య, ఉపాధ్యక్షులుగా రమేష్‌యాదవ్, ఎం.కృష్ణ, సహాయకార్యదర్శిగా గాలయ్య, ఆనంద్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కె.రామస్వామి, రైతు సంఘం నాయకులు సుధాకర్‌గౌడ్, సీపీఐ చేవెళ్ల మండల కార్యదర్శి సత్తిరెడ్డి, సీపీఐ షాబాద్ మండల కార్యదర్శి జంగయ్య, చౌదరిగూడ మండల కార్యదర్శి వెంకటేశ్, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి నరసింహ, స్వరూప, మండల ఏఐటీయూసీ అధ్యక్షులు శివ, ఆనందం, నర్సింలు, కృష్ణయ్య, చంద్రయ్య, సి.సురేష్ తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి కల్వకుర్తిపై ప్రత్యేక దృష్టి సారించాలి

**ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు కేటాయించి ఆమనగల్లులో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు చొరవచూపాలి : జాతీయ బీసికమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి**

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 27): ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా కల్వకుర్తి నియోజకవర్గానికి విచ్చేస్తున్న సి.ఎం రేవంత్‌రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని జాతీయ బీసికమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి కోరారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో నెలకొన్న ప్రజాసమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తల్లోజు ఆచారి మాట్లాడుతూ నాలుగు మండలాల ప్రధాన కూడలి అయిన ఆమనగల్లు పట్టణంలో ఆర్డీఓ, ఏసిపి కార్యాలయాలతో పాటు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఏర్పాటుచేసేలా ముఖ్యమంత్రి చొరవచూపాలని కోరారు. అదే విధంగా ట్రిబుల్ ఆర్ కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో నాగర్‌కర్నూల్ జిల్లా సరిహద్దు నుండి రోడ్‌మ్యాప్ రూపొందించేలా ప్రణాళికలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కల్వకుర్తిని 16మండలాలతో కలిపి జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఆచారి కోరారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కాల్వ పనులను వేగవంతం చేసి, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి దివంగత మాజీ కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డి పేరు పెట్టి, పనులు వేగవంతం చేయడంతో పాటు భూ నిర్వాసితులకు



పరహారం అందించేలా ముఖ్యమంత్రి కృషిచేయాలని ఆయన పేర్కొన్నారు. కల్వకుర్తి ప్రాంతంలోనే స్కిల్ డెవలప్మెంట్ యునివర్సిటీ మంజూరు చేయాలని, అంతేగాకుండ కల్వకుర్తి ప్రాంతం నుండి రైల్వే పనులను వేగవంతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. కల్వకుర్తి నుండి మహేశ్వరం వరకు 6 లైన్ల రోడ్డు విస్తరణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సహకరించాలని, నియోజకవర్గంలోని రైతాంగ సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆచారి కోరారు.

# మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పులగాజుల లింగం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 27): కందుకూరు మండల మత్స్యకార్మిక సహకార సంఘంను శనివారం ప్రకటించారు.మండల అధ్యక్షులు పులగాజుల లింగం ముదిరాజ్ ,ప్రధానకార్యదర్శి ఎడ్ల ఉదయ్ ముదిరాజ్,కార్యదర్శుల తాళ్ల నర్సింహ,నీలం శ్రీనివాస్, కోశాధికారి అంబటి కృష్ణ ముదిరాజ్, ఉపాధ్యక్షులు పొలమోని లక్ష్మణ్,, పొలమోని రమేష్, డిల్లి బాలకృష్ణ, ఎక్కల ప్రభాకర్, తేరేటి శ్రవణ్, జాల పాండు, సలహాదారులు కాకి రాములు,ఎడ్ల బాబురావు, సన్నీళ్ల వెంకటేష్, కందాటి సత్తయ్య, రొట్టెల కృష్ణయ్య, మెరుగు యాదయ్య, కమిటీ సభ్యులు మామిళ్ల రాజు ముదిరాజ్, ఎడ్ల రవీందర్‌లను ఎన్నుకున్నారు.

### ఎంఐఎంను ఓడించడం

# ప్రధాని మోదీ, అమీత్‌షాల వల్లనే కాలేదు

***మొదటిపేజీ తరువాయి...*** బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వం ముస్లింలను ఇబ్బందులకు గురి చేస్తుందని, మత విద్వేశాలు రెచ్చ గొడుతూ రాజకీయ లబ్ధి పొందుతుందని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక దేశంలో ముస్లింలపై దాడులు జరుగుతూనే ఉన్నా యన్నారు. హైదరాబాద్‌లో ఎంఐఎం గెలుపు మాదిరిగా రాష్ట్రంలోని అన్నీ నియోజకవర్గాల్లో పార్టీ పటిష్టత కోసం కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్‌లోని దారుసాలంకు అన్నీ వర్గాల ప్రజలు వస్తుంటారని, వారి సమస్యలను తెలుసుకొని వారికి అండగా ఎంఐఎం పార్టీ ఉంటుందని తెలిపారు. ఎంఐఎం కేవలం ముస్లింల పార్టీ కాదని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎల్లవేళాల ముందుంటూ పోరాటం చేస్తామన్నారు. రాబోయే అన్నీ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ తరపున పోటీ చేసేందుకు కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. యువత రాజకీయాల్లోకి వచ్చి రాణించినప్పుడే మైనారిటీల అభ్యున్నతి సాధ్యపడుతుందని తెలిపారు. అంతకు ముందు ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బీ.గుల్షన్ కొడంగల్‌లో షాదీఖానా, స్మశాన వాటిక ప్రహరీ నిర్మాణం, ఉర్దూ మీడియం జూనియర్ కళాశాల, మైనారిటీ పాఠశాల, విద్యార్థినిలకు స్కిల్ డెవలప్ మెంట్ తదితర వాటి కోసం ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియొద్దీన్, దూద్‌బౌలి కార్పొరేటర్ ఎండీ.సలీం, అబ్దుల్ మన్నాన్ రహెబర్, హాఫీజ్ అబ్దుల్ రషీద్, అబ్దుల్ కరీంతో పాటు మహబూబ్‌నగర్, తాండూర్, కొడంగల్ నియోజకవర్గాల ఎంఐఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం, మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

# ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్‌కు ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడి సత్కారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 27):తెలంగాణ రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్యనాయక్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించినట్లు లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నేనావత్ రాజునాయక్ తెలిపారు. ఈమేరకు ఆయన చాంబర్‌లో మాడ్గుల మండలానికి చెందిన గిరిజన సంఘాల నాయకులతో కలిసి ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్లు రాజునాయక్ పేర్కొన్నారు. ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్‌ను సత్కరించిన వారిలో తనతో పాటు గిరిజన సంఘాల నాయకులు నేనావత్ రాజునాయక్ తదితరులు ఉన్నట్లు ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వివరించారు.

# గ్రామాల రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా

**★కాంగ్రెస్ పార్టీ కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 27): ప్రజలకు రవాణకు అసౌకర్యంగా ఉన్న గ్రామీణ రోడ్ల అభివృద్ధి కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. శనివారం కందుకూరు మండలం నేదునూర్ నుండి మద్దెల కుంట తండాకు వెల్లే మట్టిరోడ్డు, మోడల్ స్కూల్ లను పరిశిలించారు. మోడల్ స్కూల్ విద్యార్థులకు ఇబ్బందులు పడకుండా మట్టి పోయడానికి తన సొంత డబ్బులు 2 లక్షల రూపాయలు అందించారు. కార్యక్రమంలో నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎండి అప్జల్ బేగ్, సాధ పాండురంగారెడ్డి, యాదిరెడ్డి, రూప్ చందర్, సురేష్, రాములు గౌడ్, బాబు, రాకేష్ గౌడ్, సురేందర్‌రెడ్డి, రాములు, హన్‌మంత్ నాయక్, ప్రవీన్‌రెడ్డి, భాస్కర్, పాండు, మహేష్, ఆరోగ్య రెడ్డి, నాగరాజు, శ్రీశైలం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# శరీరం కాలిన వారికి ఉచిత ప్లాస్టిక్ సర్జరీ డా.నిహారిక



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 27) : శరీరం కాలిన వారికి టీసీఎస్ ఆద్వర్యంలో ఉచిత ప్లాస్టిక్ సర్జరీలు నపిర్వహించడానికి విజయ వాడకి చెందిన డా: నిహారిక ముందకు వచ్చారు. దీనికి సంబందించి శంషాబాద్‌లోని ట్రేడెంట్ హాస్పిటల్‌లో క్యాప్ నిర్వహించారు. ఈ క్యాపులో 200ల మంది పేషంట్లు దరకాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న డా:నిహారిక మాట్లాడుతు... తమ శరీరాలు కాలిపోయిన వారు మానసికంగా క్రుంగిపోకుండ వారికి ప్రముఖ టాటా గ్రూపుకి చెందిన టీసీఎస్ వారి సౌజన్యంతో ఉచిత స్లాస్టిక్ సర్జరీలు నిర్వమిస్తున్నాము. దీనిని బాదితులు అందరు సద్వినియేగం చేసుకువాలని అన్నారు. నాలాగా ఇలాంటి వారు సమాజంలో ఎందరో బాదపడుతున్నారన్నారు. ఎవరుగులుఎందకుండా శంషాబాద్ ట్రేడెంట్ హాస్పిటల్ వారి సహాకారంతో వైధ్యపరీక్షలు నిర్వహించి అందరికి అవసరమైన మేరకు సర్జరీలు నిర్వమిస్తున్నామన్నారు. ఇప్పటికి ఈ సంస్థ ద్వారా 300 మందికి సర్జరీలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ట్రేడెంట్ ఆస్పిటల్ డా:సత్యం యాదవ్ మాట్లాడుతు... మానవతా దృక్పదంతో తనలాగా ఎవరు బాధ పడకూదని డా:నిహారిక తీసుకున్న నిర్ణయాన్ని అభినందించారు. అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## అబ్దుల్‌కలాం సేవలు చిరస్మరణీయం : కో ఆప్షన్ సభ్యులు మలాకీరత్నం



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 27) : ఫార్మర్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఏపీజే అబ్దుల్ కలాం నేటి యువతకు ఆదర్శనీయుడని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కో ఆప్షన్ సభ్యులు టి.మలాకీరత్నం అన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని దర్గా ఖలీజ్‌ఖాన్‌లో ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయమని అన్నారు. రాష్ట్రపతిగా ఆయన తన మార్క్‌ను చూపారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామ్ రాజ్, ప్రవీణ్‌కుమార్, సాదత్‌బేగ్, అన్వర్ బేగ్, గౌస్‌బేగ్, సామ్యూల్, జయరాజ్, ప్రభాకర్, ప్రవీణ్, కుర్షిత్ బేగ్, సంజయ్, సుమన్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు,ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

● జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్



ఎరువుల దుకాణం తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 27)ః నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ అన్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలో విత్తనాలు,ఎరువుల షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు కొనుగోలు చేసిన వస్తువుకు దుకాణదారులు రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. అధీకృత డీలర్ల వద్ద మాత్రమే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. షాపుల యజమానులు తప్పనిసరిగా రికార్డులు నిర్వహించాలన్నారు. షాపులకు లైసెన్స్ కలిగి ఉండాలని, స్టాక్ పాయింట్స్ వివరాలను తప్పనిసరిగా రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు.

## ఆదర్శ పాఠశాలల పనులను వేగవంతం చేయాలి

● ప్రతి గ్రామంలో ఇంటి ఇంటిలో మొక్కలు నాటే విధంగా చర్యలు చేపట్టాలి ● ఎంపీడీవో విశ్వప్రసాద్



తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (జులై 27)ః అమ్మ ఆదర్శ పాఠశాలలలో పనులను వేగవంతంగా పూర్తిచేయాలని ఆయా గ్రామాల వివోలకు, ప్రధానోపాధ్యాయులకు సూచించారు శనివారం తాండూరు మండల పరిధిలోనిఅంతారం చంగేజ్ పూర్, ఎల్మకన్య, గ్రామాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,మా ఆదర్శ పాఠశాల పనులను వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారని అందులో భాగంగా పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా వర్షాలు అధికంగా పడుతున్నవేల ప్రభుత్వ కార్యాలయ లో మొక్కలు నాటేవడంగా చర్య లు తీసుకో వాలని అధికారులు లకు ఆదేశించారు. ఆదర్శ పాఠశాలల్లో నాణ్యమైన పనులు చేయని యెడల వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓనరోత్తం రెడ్డి,ఈసీమధుసూదన రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## దేశ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని మర్చిపోయిన కాంగ్రెస్ పార్టీ నేతలు

**– జయంతి, వర్ధంతులకే నాయకులకు గుర్తొస్తారా?**



గుండ్లపోచంపల్లి పురకపాలక సంఘం ఆరవ వార్డులో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం

మేడ్చల్, మేజర్ న్యూస్(జూలై 27) :దేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని అలాంటి దేశ మాజీ ప్రధానమంత్రి విగ్రహం చుట్టుపక్కల ఎలాంటి మరమ్మత్తు లు చేయకుండా కనీసం విగ్రహాని కి రంగులు వేయకుండా ఉందం టే అధికార పార్టీ నాయకుల లోపమా...? లేక గుండ్లపోచంప ల్లి పురకపాలక సంఘం ఆరవ వార్డు కౌన్సిలర్ పెంటయ్యకు కనీసం రాజకీయ నాయకుల పట్ల చిత్తశుద్ధి లేదా అనే విమర్శలు గుప్పుమంటు న్నాయి. కేవలం జయంతి, వర్ధంతులకు మాత్రమే దండలు వేసి దండాలు పెట్టి చేతులు దులుపుకోవడానికే కాదని మహానుభావుల విగ్రహాలు చూసినపుడు వారి స్ఫూర్తితో ముందుకెళ్లాలన్న భావన అధికార పార్టీ నాయకులకు, స్థానిక కౌన్సిలర్ కు కలగాలని పలువురు మైసమ్మగూడ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాజీవ్ గాంధీ విగ్రహానికి మరమ్మతులు చేసి రంగులు వేయాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

# ఎంపిఓ నాగరాజుకు ఘన సన్మానం

● పాల్గొన్న జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్,మండల ప్రత్యేకాధికారి సుధీర్, పంచాయతీ కార్యదర్శులు



బదిలీపై వెళ్తున్న అధికారులను సన్మానిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

వికారాబాద్, మేజర్న్యూస్ (జులై 27)ః ఉద్యోగులకు బదిలీలు సర్వ సాధారణమని,ప్రజా సమస్యలు గుర్తించి,ప్రజలకు సేవచేసే వారిని ప్రజల గుండెల్లో నిలిచిపోతారని,ఎంపిఓ నాగరాజు కూడా వికారాబాద్ మండల ప్రజల మనసులో నిలిచిపోయారని జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్,మండల ప్రత్యేకాధికారి సుధీర్ అన్నారు.శనివారం వికారాబాద్ ఎంపిడిఓ కార్యాలయం లోని రవీంద్ర మండపంలో బదిలీపై బంటారం వెళ్తున్న ఎంపీఓ నాగరాజు కు,అత్వేల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి కిషన్ రెడ్డి నవాబ్ పెట్ మండలం యావపూర్ గ్రామానికి బదిలీ అయిన సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్తున్న వారికి పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ.... అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి,సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయాలన్నారు.ఈ మండలంలో పని చేసిన విధంగా పని చేసి ఆ మండలం అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు.ఎంపిఓ నాగరాజు,పంచాయతీ కార్యదర్శి కిషన్ లు అభివృద్ధి పై నిత్యం దృష్టి సారించేవారని అన్నారు.బదిలీపై వెళ్తున్న ఎంపిఓ నాగరాజు మాట్లాడుతూ... అధికారుల మధ్య సమన్వయం ఉంటే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. పని ఒత్తిడి సమయంలో అధికారులపై కొంత ఒత్తిడి తెచ్చి ఉంటే,అధికారులు ఇబ్బందులు పడి ఉంటే మంచి మనసుతో మనించాలని కోరారు.వికారాబాద్ మండలం వదలి వెళ్లాలంటే బాధగా ఉన్న అధికారులకు బదిలీలు సర్వసాధారణం అన్నారు.మరింత ఉత్సాహంతో పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వినయ్ కుమార్,సూపర్ డెంట్ చెన్నారెడ్డి పలువురు పంచాయతీ కార్యదర్శులు అధికారులు ఉన్నారు.

# 30న ఇందిరా పార్క్ వద్ద రాష్ట్రస్థాయి మౌన దీక్ష

● బడ్జెట్లో కార్మికుల, ఉద్యోగుల, పెన్షనర్ల సంక్షేమం మాటేది ● రాష్ట్ర సమగ్రాభివృద్ధికి విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యతనివ్వాలి ● తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కార్యదర్శి వి. కృష్ణ మోహన్

దోమ, మేజర్న్యూస్ (జులై 27)ః పెండింగ్ డీఏలు, పీఆర్సీ బకాయిల విడుదల, నగదు రహిత ఆరోగ్య పథకంలో మార్పులు తదితరాల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ జులై 30 న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద రాష్ట్ర పెన్షనర్ల ఐకాస ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి భారీ మౌన దీక్ష నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) రాష్ట్ర కార్యదర్శి వి. కృష్ణ మోహన్ వెల్లడించారు. సంక్షేమ పథకాలకు అర్హులుకాని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు పెండింగ్ లోనున్ననాలుగు డీఏల చెల్లింపు, 2023 జులై ఒకటో తేదీ నుంచి అమలు కావాల్సిన రెండో పీఆర్సీ రిపోర్టును వెంటనే తెప్పించుకొని అమలు పరుస్తారని, ఫిట్ మెంట్ గురించి బడ్జెట్లో ప్రకటిస్తారని ఆశించినప్పటికీ భంగపాటు ఎదురైందన్నారు. జీపీఎఫ్, మెడికల్ రీయింబర్స్మెంట్ తదితర బిల్లులు ఈ- కుబేర్ లో పెండింగ్ లో ఉన్నాయని అధికారంలోకి వస్తే



కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్) ను పున రుద్ధరిస్తామంటూ మ్యానిఫెస్టోల్లో ప్రకటిం చిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు కానీ, కేంద్రంలో 01.01.2004 నుంచి నూతన పెన్షన్ స్కీమ్ (ఎన్ పీఎస్) ను అమలు పరచి వృద్ధాప్య భద్రత లేకుండా చేసిన బిజెపి ప్రభు త్వం కానీ తమ బడ్జెట్ ప్రసంగాల్లో ఓపీఎస్ ను అమలు చేస్తామనే ప్రస్తావన కూడా చేయలేద న్నారు. మొదటి తారీఖున జీతాలు, పెన్షన్లు ఇస్తున్నామనే మాట తప్ప ఇతర సమస్యలను బడ్జెట్లో ప్రస్తావించక పోవడం ఆందోళనకరం అని అన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యతనివ్వాలని, కేటాయించిన బడ్జెట్ను ఖర్చు చేయాలని, రైతు భరోసా కౌలు రైతులకు కూడా ఇవ్వాలని, వాగ్దా నాలు అమలు పరుస్తూ బడ్జెట్ సమావేశాలు ముగిసే లోపు పునర్ పరిశీలన చేయా లని ఉద్యోగుల, ఆఫీసర్ల, పెన్షనర్ల జాతీయ నేత వి. కృష్ణ మోహన్ ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి చేశారు. వివిధ తరగతుల ప్రజలు తమ సమస్యల్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పరిష్కరించుకునేందుకై పోరాటాలకు సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ ఆధ్వర్యంలో సీపీఆర్ అవగాహన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 27) :తెలంగాణ రాష్ట్ర సీపీఆర్ అవగాహన సందర్భంగా ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సేవలలో భాగంగా మేడ్చల్ లోని ప్రధాన కార్యాలయంలో శనివారం సీపీఆర్ పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ, రాష్ట్ర ఆరోగ్య శాఖ, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు, ఎన్ హెచ్ఎం డాక్ట ర్ పృథ్వీ, ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్. వెంకటేశం, ఐపీఎస్, మెడికల్ డైరెక్టర్ ఈఎంఎల్ సి డాక్టర్.రమణా రావు, తెలంగాణ 108 రాష్ట్ర కార్య నిర్వ హణ అధికారి ఎం.ఏ ఖలీద్ హాజరయ్యారు. కమిష నర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ, రాష్ట్ర ఆరోగ్య శాఖ, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీని వాసులు మాట్లాడు తూ స్వర్గీయ ఎ.పీ.జే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా సీపీఆర్ అవగాహన రోజుగా గుర్తిస్తూ రాష్ట్ర ప్రజలందరూ సీపీఆర్ పట్ల అవగా హన కలిగుండాలని సూచించారు. అనంతరం సీపీఆర్ ఎప్పుడు చెయ్యాలి, ఎలా చెయ్యాలి అనే విష యాలపైన డాక్టర్ రమణా రావు వివరించారు. ఇందులో భాగంగానే రవీన్, జావీద్ వైద్యుల బృందం సీపీఆర్ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 500 మంది బృందానికి సీపీఆర్ పట్ల అవగాహన కల్పించి, రాబోఏ రోజుల్లో మరెన్నో కార్యమాలనూ చేపడతామని ప్రతి ఒక్కరు సీపీఆర్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మేడ్చల్, హైదరాబాద్ జిల్లా పోగ్రాం మేనేజర్ షేక్ జాన్ షాహిద్తో పాటు వివిధ జిల్లాల ప్రోగ్రామ్ మేనేజర్లు పాల్గొన్నారు.



## పందులను కుట్టిన దోమల వల్లే మనుషులకు మెదడువాపు వ్యాధి

● ప్రత్యేకాధికారి వసంత లక్ష్మి ● విద్యార్థులకు మెదడువాపు వ్యాధి టీకాలను వేసిన ఏఎన్ఎం పి.రజిని



విద్యార్థులకు మెదడువాపు వ్యాధి టీకాలను వేస్తున్న ప్రత్యేకాధికారి,ఎంపీడీఓ వసంతలక్ష్మి, ఎఎన్ఎంలు

మేడ్చల్, మేజర్ న్యూస్ (జూలై 27) :దోమ కాటుతో వచ్చే వ్యాధుల్లో మెదడువాపు వ్యాధి కూడా ఒకటని దోమలు పందులను కుట్టిన తర్వాత మనుషులను కుడితే మెదడు వాపు వ్యాధి సోకుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని, గ్రామ ప్రత్యేకాధికారి వసంత లక్ష్మి తెలిపారు. మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో చదువుతున్న తొమ్మిది నెలల నుంచి 5 సంవత్సరాల పిల్లలు, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 5 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు ఈ టీకాలు వేస్తున్నామని ఏఎన్ఎం పి. రజిని పేర్కొన్నారు. అనంతరం లింగాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మెదడువాపు వ్యాధి టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శాంతి, ఏఎన్ఎం వీణ కుమారి, ఆశా వర్కర్లు లావణ్య మాధవి కృష్ణవేణిలు పాల్గొన్నారు.

# కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుంది

- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి
- కందుకూరులో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం



కందుకూరు కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో నాయకులు

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 27): కాంగ్రెస్ పార్టీకోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను తగిని గుర్తింపునిస్తుందని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం కందుకూరు మండంల కేంద్రం టంకరి రామ్‌రెడ్డి పంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని ఎమాట్లాడుతూ...

అనేక సంవ్సరాలు కాంగ్రె పార్టీని నమ్ముకుని కష్టం, నష్టం వచ్చిన పార్టీ బలోపేతానికి అహర్నిషలు కృషి చేసారని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి అధిక స్థానాలను గెలవడానికి సిద్దంగా ఉండాలన్నారు. గ్రామ, మండల అధ్యక్షుల ఎన్నికలు సమన్వయంతో ఎన్నుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, మాజీ అధ్యక్షుడు కృష్ణ నాయక్, ప్రచార కమిటీ సభ్యులు మల్లేష్, రాణ ప్రతాప్‌రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, నాయకులు బొక్క భూపాల్‌రెడ్డి, మూల హన్మంత్ రెడ్డి, సరికొండ పాండు ఈశ్వర్ గౌడ్, అందుగుల సత్యనారాయణ కార్యకర్తలు పాల్గొన్నారు.

**★మండల అధ్యక్ష పదవికి తీవ్రపోటి:**

కందుకూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవికి పోటీ తీవ్ర పోటీ ఉంది. సరికొండ మల్లేష్, రాణప్రతాప్ రెడ్డి, వెంట్రామ్‌రెడ్డి, గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఇంద్రకంటి రాకేష్ గౌడ్, సయ్యద్ అజీజ్, వీరారెడ్డి, సరికొండ జగన్, అందుగుల సత్యనారాయణ, మదన్‌పాల్‌రెడ్డి, నర్సింహ చారీ పోటీలో ఉన్నారు.

# సమతుల్య ఆహారం, పర్యావరణంపై అవగాహన




దినుసులు కూరగాయలు పండ్లతో ప్రదర్శన



పండ్లు కూరగాయలతో ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థినిలు.

దోమ, మేజర్‌న్యూస్ (జులై 27)ః దోమ మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో గత ఆరు రోజులుగా శిక్ష సప్తహ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు తెలిపారు. శిక్షా సప్తహ కార్యక్రమంలో భాగంగా శనివారం సమతుల్య ఆహరం, పర్యావరణంపై ముందుగా సామాన్య శాస్త్ర అధ్యాపకులు శ్రీదేవి, మల్లేశంలు ముందుగా పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... సమతుల్య ఆహారము అంటే విటమిన్లు, ఖనిజాలు, మాంసకృత్తులు వంటి విభిన్న ఆహార పదార్ధాలను రాశిపరంగా నిష్పత్తిపరంగా శరీరావసరాలకు తగ్గట్టు సరఫరా చెయ్యటమే ఈ అవసరాన్ని తీర్చటమేకాక పోషకపదార్ధాలు లభ్యంకాని కొన్ని చిన్నచిన్న కాల పరిమితులను తట్టుకునే విధంగా కూడా ఇందులో కేటాయింపు ఉందన్నారు. ఆహార పదార్ధాలలో వైవిధ్యం, వాటిపోషక విలువలు, వ్యక్తుల పోషకాహార అవసరాలు, ఆహారప్రణాళిక యొక్క సిద్ధాంతాలు, సామాజిక-సాంస్కృతిక కారకాలు మొదలైనవాటన్నిటినీ పరిగణనలోకి తీసుకుని సమతుల్య ఆహారాన్నిసూత్రీకరించవచ్చని, తృణధాన్యాల గింజల ఉత్పత్తులు, కాయధాన్యాలు లేదా పప్పు దినుసులు పాలు, గుడ్లు మరియు మాంసాహారాలు, పళ్ళు, కూరగాయలు ఉండాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కొరకై ప్రతి ఒక్కరు తమ వంతుగా చెట్లు నాటేలా విద్యార్థులు కృషి చేయాలని అదేవిధంగా కాలుష్య రహిత వాతావరణం ఏర్పడేలా విద్యార్థులు తమ తల్లి తండ్రులకు, మిత్రులకు సమతుల్య ఆహారం, పర్యావరణం పై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పురుషాదిక్య భావజాలాన్ని వ్యతిరేకిద్దాం

- పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ, జిల్లా కార్యదర్శి వై గీతా



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 27)ః పురుషాదిక్య భావజాలాన్ని వ్యతిరేకిద్దామని పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ, జిల్లా కార్యదర్శి వై గీతా అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా పిఓడబ్ల్యూ రెండవ మహాసభ క్లబ్ ఫంక్షన్ హాల్ లో ఏ ప్రభావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ, జిల్లా కార్యదర్శి వై గీతా మాట్లాడుతూ... స్త్రీలను పితృస్వామిక ఆధిపత్యం అణచి వేస్తూనే ఉందన్నారు. దురాచారాలకు, గృహ హింసకు గురి చేస్తూనే ఉంది. సామాజిక, మత, ఆచార సాంప్రదాయాల కట్టుబాట్ల పేరుతో స్త్రీల ఆత్మగౌరవం దెబ్బతీయబడుతూనే ఉందన్నారు. దీనికి వ్యతిరేకంగా మహిళా ఉద్యమాలు నిరంతరం గొంతు ఎత్తుతున్నాయి. అన్ని రంగాల్లో సమాన అవకాశాల కోసం, హక్కుల కోసం పోరాటం సాగిస్తూనే ఉన్నారు. పురుషులతోపాటు ప్రతి రంగంలో పోటీపడుతూ దేశాభివృద్ధికి కృషి చేస్తున్నారు. అయినప్పటికీ ఇంటా, బయట హింస కొనసాగుతూనే ఉందన్నారు. పురుషాధిపత్యం రూపం మార్చుకుని కొనసాగుతుందన్నారు. సమర్ధవంతంగా పనిచేసినా ఉద్యోగ, ఉపాధి రంగాల్లో పదోన్నతులు, సమాన వేతనాలు పొందలేక అణిచివేతకు, వివక్షకు గురవుతున్నారు. పర్మినెంట్ ఉద్యోగాల కంటే కాంట్రాక్టు ఉద్యోగాలు ఇస్తూ సమాన వేతనాలు అమలు చేయడం లేదన్నారు. సర్వీస్ రంగంలో గౌరవ వేతనాల పేరుతో దోపిడికి గురవుతున్నారు. అన్ని రంగాల్లో ప్రవేశం ఉన్నట్లు కనబడుతున్నా అంతటా ఏదో ఒక రకమైన వివక్షను ఎదుర్కొంటూనే ఉన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో బహు బేటికా ఇజ్జత్, గర్ వాపస్, మతమార్పిడి, లవ్ జిహాద్, హిజాబ్ నిషేధం లాంటి ఆదేశాలు ముందుకు తెస్తూ స్త్రీల ఎంపిక హక్కును కాలు రాస్తున్నారు. సాధించుకున్న చట్టాలను నిలబెట్టుకుంటూ వివిధ రూపాల్లో కొనసాగుతున్న పితృస్వామిక ఆధిపత్యానికి వ్యతిరేకంగానూ, మనువాద భావజాలంతో ముందుకు వస్తున్న అణిచివేతను ఎదుర్కోవడానికి సంఘటిత ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉన్నది అన్నారు. ఈ కార్యక్రమంలో అర్నీలా, పద్మమ్మ, లక్ష్మ, సమీనా, ఆశ్రిన్, ఉమా, ఆశ, అంజమ్మ ,లక్ష్మి, మరియు జిల్లాలో నుండి వివిధ ప్రాంతాల నుండి మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అతిపెద్ద ఈవీ చార్జింగ్ హబ్‌ని ప్రారంభించిన గ్లిడా సంస్థ



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 27) : భారతదేశంలో ప్రముఖ పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ కంపెనీ గ్లిడా సంస్థ హైదరాబాద్‌లో అతిపెద్ద 102 పాయింట్లతో ఈవీ ఛార్జింగ్ ఎలక్రిక్ వెహికిల్ చార్జింగ్ యూనిట్‌ని ఏర్పోర్టుకి సమీపంలో శంషాబాద్ పహాడీషరీఫ్‌లో తెలంగాణ ప్రభూత్వ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్ కమ్యునికేసన్, పరిశ్రమలు వాణిజ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు... ఇలాంటి యూనిట్ వల్ల వినియోగ దారుల్లో కొత్త విశ్వాసం ఏర్పడుతుందన్నారు. ఈ పరిణామం వల్ల అందరిని ఎలక్రిక్ వాహనాలవైపు మళిస్తుదన్నారు. పరియావరణం రక్షింపబడుతుందననారు. గ్లిడా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపదేశ్.కే మాట్లాడుతు... 102 పాయింట్లతో హైదరాబాద్‌లో అతిపెద్ద యూనిట్ ప్రారంబించడం ఒక మైలురాయన్నారు. ఈ యూనిట్‌లో అన్ని రకాల ఎలక్రిక్ వాహనాలను 45 నిమిషాల్లోనే చార్జింగ్ పూర్తి చేసుకునే అవకాశముందన్నారు. దేశ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలను వేగవంతగా స్వీకరించడానికి ప్రోస్త్రహించే తిరుగులేని సమర్ధవంతమైన చార్జింగ్ అనుభవాన్ని అందించడానికి గ్లిడా అంకిత భావంతో పనిచేస్తుందన్నారు.



# బోనాల పండుగకు భారీ భద్రత ఏర్పాటు

## మీర్పేట పోలీస్ స్టేషన్ సీఐ నాగరాజు




బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 27): మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ కాలనీలో బోనాల పండుగకు భారీ భద్రతను ఏర్పాటు చేశామని సీఐ నాగరాజు తెలిపారు. మీర్పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తావివ్వకుండా చర్యలు చేపట్టమన్నారు. వివిధ అమ్మవారి ఆలయాల వద్ద సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా సోమవారం ఘటా ల ఊరేగింపు కోసం ప్రత్యేకంగా భద్రత తో పోలీస్ సిబ్బంది పర్యవేక్షిస్తారనీ మీర్పేట్ పోలీస్ స్టేషన్ సీఐ నాగరాజు పత్రిక ప్రకటనలో తెలిపారు. ప్రజలందరూ పోలీస్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# ఏపీజే అబ్దుల్ కలాం ఆశయ సాధనకు కృషి చేయాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్పటి అశోక్ కుమార్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 27)ఃమాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్పటి అశోక్ కుమార్ పేర్కొన్నారు. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా చౌడాపూర్ మండల కేంద్రంలోని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలను కొనియాడారు. కలలుకని వాటిని సహకారం చేసుకోవాలని చెప్పిన మహోన్నతమైన వ్యక్తి అబ్దుల్ కలాం అని అన్నారు. రెండోసారి రాష్ట్రపతిగా అవకాశం వచ్చిన తృణప్రాయంగా వద్దని చెప్పిన మహోన్నత రాజకీయ తత్పరుడు అబ్దుల్ కలాం అని కొనియాడారు. నేటి యువత ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు యాదయ్య, వెంకట్, వెంకటేష్ యూవజన సంఘాల నాయకులు సంపత్, శివ, శీను, శంకర్, రామకృష్ణ, దస్తగిరి, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో బొడ్రాయి ప్రతిష్టాపన







జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 27):మామిడిపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ నాభిశిలా (బొడ్రాయి) ప్రతిష్టాపన మహోత్సవం శనివారం పండుగ వాతావరణంల కొనసాగింది. కార్పొరేటర్ సుక్క శివకుమార్, యాతం పవన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో చండి ఉపాసకులు బ్రహ్మశ్రీ రేవల్లి రాజు శర్మ నేతృత్వంలో పురోహితులు మాడుగుల శ్రీనివాస శర్మ,రామ చైతన్య శర్మ,వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య గ్రామ పెద్దలు,గ్రామస్తులచే బొడ్రాయి వద్ద పూజలు చేస్తూ ప్రారంభించారు.ఉదయం 8:30 గంటల నుండి రాతకాల పూజలు,హోమాలు, భర్త పూజలు,పీఠ పూజలు నిర్వహించారు.10:27 గంటలకు యంత్ర ప్రతిష్ట,శ్రీశ్రీ బొడ్రాయి శీతల మనుషుల ప్రాణ ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట నిర్వహించి,అష్ట బలి, మహాబలి,మహా పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. బొడ్రాయి ప్రతిష్టాపనోత్సవానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో బొడ్రాయిని దర్శించుకున్నారు. బొడ్రాయి ప్రతిష్టాపన సందర్భంగా ముఖ్య అతిథులుగా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందేలా శ్రీరాములు యాదవ్, మీర్ పేట్ కార్పొరేటర్ మద్ది సబితా రాజశేఖర్ రెడ్డిలు పాల్గొని బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేశారు.ఆదివారం నాడు ఉదయం నుండి మహిళలు బోనాలతో ఊరేగింపుగా బొడ్రాయి వద్ద బోనాలు సమర్పించనున్నారు.ఈ బొడ్రాయి వేడుకలో గ్రామస్తులు ఎడ్ల వాసుదేవారెడ్డి,నిమ్మల నరేందర్ గౌడ్, ఈరంకి వేణు కుమార్ గౌడ్, మద్ది జగదీశ్వర్ రెడ్డి,బండారి గోపాల్ యాదవ్, గుర్జని గణేష్ గౌడ్, ఆదిల్ల పురుషోత్తం, కోట్ల వెంకటేష్, ధర్మారెడ్డి, నయీమ్, గ్రామ పెద్దలు,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థి



చేవెళ్ల, మేజర్న్యూస్ (జూలై 27) : చేవెళ్ల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థి సర్ఫజిత్ జపాన్లో జరగబోయే సైన్స్ ఫెస్టివల్కు వెళ్లేందుకు శనివారం హైదరాబాద్లో సైన్స్ ఇన్స్పైర్ పరీక్ష రాయాగా జిల్లా మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ టేనావతి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ఇన్స్పైర్ స్కీం నుండి ఇది ఒక అద్భుత అవకాశమని ఇన్స్పైర్ మనక్ అవార్డ్, ఎన్ఐఎఫ్, న్యూ డిల్లీ వారి ఆదేశాల మేరకు ప్రతి రాష్ట్రం నుండి నలుగురు విద్యార్థులు చొప్పున జపాన్కు వెళ్లేందుకు అవకాశం లభించిందని మా కళాశాల విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు.

## మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ

**బోనాల ఘటాల ఊరేగింపులో పాల్గొన్న కేఎల్ఆర్,అమరేందర్ రెడ్డి**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 27):మన సం స్కృతి, సంప్రదా యాలకు ప్రతీకగా ఆషాడ మాస బోనాలు నిలు స్తాయని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు.బాలాపూర్ లో జరిగిన బోనాల ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి జరిగిన ఘటాల ఊరేగింపులో కంటెస్టెడ్ ఎమ్మెల్యే,పిసిసి కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా ప్రజలందరూ ఆషాడ మాస బోనాలు జరుపుకుంటారన్నారు. గ్రామదేవతలు తమ ఇంటి ఆడపడుచుగా భావించి పూజించే విశిష్టమైన సంప్రదాయం కేవలం తెలంగాణకే సొంతమన్నారు. ఆషాడ మాసంలో అమ్మవార్లు తమ పుట్టింటికి వస్తారని ప్రజలు విశ్వసిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అహ్మద్ భామ్, వంగేటి మధుసూదన్ రెడ్డి, ఆంజనేయులు, ఆచన శ్రీనివాస్, వడ్డెర శ్రీకాంత్, శివ కుమార్, లడ్డు శ్రీకాంత్, గురువణి శ్రీకాంత్, బోర్ర కాంత్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ కమ్యూనిస్టు మాజీ ఎమ్మెల్యే మస్కు నరసింహ

- ఆయన జీవితమంతా ప్రజాసేవకే అంకితం
- ఆయన ఆశయానికి సాధన కు కృషి
- 2004 నుండి 2009 వరకు ఎమ్మెల్యేగా సేవలు
- రాజకీయాలలో నేటి యువతకి ఆదర్శం
- చింతపట్ల లో ఘనంగా నాలుగో వర్ధంతి వేడుకలు
- సిపిఎం మండల కమిటీ సభ్యులు పి రాటి వెంకటయ్య
- డివైఎఫ్ఐ అధ్యక్షుడు మస్కు రూపేందర్







యాచారం మేజర్ న్యూస్ ( జూలై 27): ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మస్కు నరసింహ నాలుగవ వర్ధంతి వేడుకలు చింతపట్ల, పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శనివారం ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ.. యాచారం మండలం, చింతుల్ల గ్రామంలో పుట్టి పెరిగి, తన చిన్నతనంలోని మహబూబ్ పాషా, నరహరి వారి ఉద్యమాలను ఆదర్శంగా తీసుకొని సిపిఎం పార్టీలో చేరారు. ఇబ్రహీంపట్నంలో ఇంటర్మీడియట్ విద్యను కొనసాగించారు. పేదలకు సేవ చేయాలని సిపిఎం పార్టీలో చురుకుగా పాల్గొన్నారు. యాచారం మండలంలో పేదల పక్షాన నిలబడి, భూస్వాముల దగ్గర నుండి భూములు గుంజుకొని వేలాది ఎకరాలు భూములు పంచిన చరిత్ర ఎర్రజెండదని గుర్తు చేశారు. చింతుల్ల , ధర్మన్నగూడ గ్రామ ప్రజలు ఎంపీటీసీ నరసింహను గెలిపించారు. సిపిఎం పార్టీ చెప్పిన పాట సిద్ధాంతాలలో ప్రజల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారు. యాచారం జెడ్పిటిసిగా కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ, సిపిఎం పార్టీ పోటీ చేయగా అతి స్వల్ప మెజార్టీతో ఓడిపోయారు. సిపిఎం పార్టీ ప్రజాసంఘాలలో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, డివైఎఫ్ఐ యువజన సంఘం, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. ఆయన సిపిఎం పార్టీలో పూర్తి కాలం నాయకునిగా కొనసాగారు.

2004 నుండి 2009 వరకు ఎమ్మెల్యేగా సేవలు:... ఇబ్రహీంపట్నం ఎస్సీ రిజర్వేషన్ లో కాంగ్రెస్, సిపిఎం అలవెన్స్ లో భాగంగా ఇబ్రహీంపట్నం సిపిఎం పార్టీకి సీటు కేటాయించడం జరిగింది. సిపిఎం రాష్ట్ర పార్టీ కామ్రేడ్ నర్సింహం గుర్తించి పార్టీ సీటు ఇవ్వడం వలన భారీ మెజార్టీతో గెలుపొందారు.

ఇబ్రహీంపట్నం ప్రాంతానికి కృష్ణా జలాల కోసం పోరాటం: మాజీ ఎమ్మెల్యే 2004 సంవత్సరంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలకు సాగర్ కృష్ణా జలాలు, త్రాగునీరు, సాగునీరు కోసం ఇబ్రహీంపట్నం నుండి అసెంబ్లీ వరకు పాదయాత్ర కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఎన్ని ఇబ్బందుల పెట్టిన ఇబ్రహీంపట్నం ప్రాంతానికి త్రాగునీరు అందించాలని పోరాటాలు నిర్వహించారు. ఆయన సేవలను పార్టీ కార్యకర్తలు గుర్తుచేసుకున్నారు.

ఈ మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు భార్య అరుణ, కుమారులు, అన్నలు, వదినలు, కూతురులు, సిపిఎం పార్టీ సభ్యులు సిహెచ్ సత్యం, గిరి ప్రభాకర్, మస్కు గణేష్, మచ్చ జంగయ్య, శ్రీశైలం, ఆకుల మైలారం శ్రీరాములు, డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్షుడు మస్కు రూపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ఎగ్జిబీషన్‌కు తరలిన ఫోటో, వీడియో గ్రాఫర్లు



ఆమనగల్లు, మేజర్న్యూస్ (జూలై 27): హైద్రాబాద్ ఎల్బినగర్ బికెఆర్ కన్వెన్షన్ హాల్లో శనివారం నిర్వహించిన ఫోటో, వీడియోగ్రాఫర్ల ట్రేడ్ ఎక్స్ ఎగ్జిబీషన్కు మండల ఫోటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్ళారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రతి మండలం, గ్రామాలలో ఉన్న ఫోటోగ్రాఫర్లకు ఒకే జిల్లా, ఒకే ధర నిర్ణయంతో కూడిన ధరల పట్టికను ఎగ్జిబీషన్లో విడుదల చేయడం జరుగుతుందని వారు వెల్లడించారు. ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి సంఘటితం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ నెల 26 నుండి ఆదివారం వరకు ఎగ్జిబీషన్ కొనసాగుతుందని వారు తెలిపారు.హైద్రాబాద్కు తరలినవారిలో సంఘం మండల అధ్యక్షులు కాడిగె సత్యం, ప్రధాన కార్యదర్శి ఎం.డి జావేద్, కోశాధికారి ఎం. వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు డి. శ్రీశైలంయాదవ్, శ్రీకాంత్, ప్రశాంత్‌రెడ్డి, సాయిజ్యోతి, కాలే శివ, బిక్కు, రవి, కె.గణేష్, ఎన్. నర్సింహ్మా, మహేష్ , విజయ్‌కుమార్, రాజేష్, మహేష్ తదితరులున్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి : డిబిపి జాతీయ అధ్యక్షులు. వడ్లమూరి

సైఫా బాద్/మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ఆర్, సిపి పార్టీ నేతల పైన దాడులు.హత్యలు నిత్య కృత్యం అయ్యాయని దళిత్ బహుజన పార్టీ. జాతీయ అధ్యక్షులు. వడ్లమూరి కృష్ణ స్వరూప్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ కేంద్రం కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ టీడీపీ. జెనసేన, బిజెపి కూటమి ప్రభుత్వ అమానుష హత్యాకాండల పై కేంద్ర హోమ్ శాఖ చర్యలు చేపట్టాలని. ఏపీ లో రాష్ట్ర పతి పాలన విధించాలని కేంద్ర సర్కార్ ను డిమాండ్ చేశారు. ఢిల్లీలో వైస్సార్సీపీ అధ్యక్షులు. వైస్. జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న ధీక్ష కు దళిత బహుజన పార్టీ మద్దత్తు ప్రకటి స్తున్నట్లు. వడ్లమూరి వెల్లడించారు. చంద్రబాబు సీఎం అయిన తరువాత ఇప్పటి వరకూ 35 హత్యలు జరిగాయని జగన్ చేసిన ఆరోపణలు వాస్తవమే అని వడ్లమూరి మద్దతుగా నిలిచారు. దళిత జాతుల పైన.ముస్లిమ్స్ క్రిస్టియన్ పైన దాడులు జరిగాయాని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా లో దళిత వాడపైన టీడీపీ. జనసేన కార్యకర్తలు మాకుమ్మడి దాడిచేసారని. దళిత మహిళ పైన హత్యాచార యత్నం కు పాల్పడ్డారని. కడప జిల్లా లో టీడీపీ నేతలు దళిత మహిళ ను ట్రాక్టర్ తో ఢీ కొట్టి చంపేశారని కృష్ణ స్వరూప్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. గతంలో టీడీపీ నేతలను జగన్ ప్రభుత్వం వేధింపులకు గురి చేసారని వడ్లమూరి గుర్తు చేశారు.. ప్రస్తుత ప్రభుత్వం లో వైస్సార్సీపీ. పార్టీ నేతల సంగతి తేలుస్తామని, రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత చేత బహిరంగా హెచ్చరికలు చేయిస్తూ సీఎం చంద్రబాబు మాట్లాడిస్తున్నారనిఆవేదన వ్యక్తం చేసారు.పోలీస్ శాఖ ప్రేక్షక పాత్ర పోషి స్తోందని. చట్ట వ్యతిరేక పాలన చంద్రబాబు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర%శీ%లో ప్రతీకార హత్యకాండకు ప్రభుత్వం పాల్పడుతున్నారని రాజ్యాంగ పాలన నిబంధనలను కాలరాస్తున్నారని తీవ్ర వేదనను వడ్లమూరి వ్యక్తం చేశారు.. రాష్ట్ర %శీ%లో హత్యాకాండ జరుగుతుంటే.. గవర్నర్ మౌనంగా ఉండటం విచారకరమన్నారు. తక్షణమే స్పందించాలని రాష్ట్రపతి పాలన కు కేంద్రానికి సిఫార్సు చేయాలని కోరారు. కేంద్ర హోమ్ శాఖ విచారణ కమిషన్ ఏపీకి పంపించాలని. రాష్ట్ర%శీ%లో రాష్ట్ర పతి పాలనకు చర్యలు చేపట్టాలని మోడీ సర్కార్ ను డిమాండ్ చేసారు.ఈ సమావేశంలో పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిలివేరి వసంత రావు.రాష్ట్ర కన్వీనర్ గోలి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మందు బాబులకు షాక్

**- రెండు రోజులు వైన్స్‌లు బంద్ - నగర పోలీసులు ఆదేశాలు చారి**

యాచారం మేజర్ న్యూస్ (జులై 27): హైదరాబాద్, సైబరాబాద్ పరిధిలో మందుబాబులకు షాక్ కు గురయ్యారు. హైదరాబాద్ నగరంలో 28, 29 తేదీలలో బోనాల పండుగ నేపథ్యంలో నగర పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. హోటల్స్, రెస్టారెంట్లు, స్టార్ హోటల్స్, రిసార్ట్ హోటల్స్, లలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండేందుకు కృషి చేయాలని సూచించారు. అందుకని రెండు రోజులు వైన్స్ బంద్ నిర్వహిస్తున్నట్లు నగర పోలీసులు తెలిపారు.

# జిల్లెలగూడ లార్డ్స్ హైస్కూల్లో బోనాల సంబరాలు



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 27): ఆషాడ మాసంలో వచ్చే బోనాల పండుగ సందర్భంగా మొదటి పండుగ కావడం అట్టి పండుగ విశిష్టత తెలపడానికి లార్డ్స్ ఉన్నత పాఠశాల జిల్లెలగూడలో బోనాల సంబరాలు అంబరాన్ని అంటాయి పేర్కొన్నారు. అమ్మవారి అలంకరణ ఎంతో వైభవంగా చేశారు. విద్యార్థులు భక్తుశ్రద్ధలతో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఉపాధ్యాయులు బోనాల పండుగ యొక్క చరిత్ర దాని విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థినిలు బోనం అలంకరించి అమ్మవారికి సమర్పించారు. పోతరాజుల విన్యాసాలు ఎంతో ఆకట్టుకున్నాయి. అమ్మవారి కోసం అలంకరించిన వేదిక ఎంతో అందంగా ఉండడం విశేషం అన్నారు. ఇట్టి కార్యక్రమానికి లార్డ్స్ సంస్థ చైర్మన్ సిద్ధాల బీరప్ప ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకొని ఆయన మాట్లాడారు... బోనాలు ఉజ్జయిని మహంకాళి అమ్మవారి సికింద్రాబాదులో 1815సం..లో ప్రారంభం అయ్యాయని వివరించారు. ఆనాడు అప్పయ్య అనే వ్యక్తి వృత్తి రీత్యా ఉజ్జయిని మధ్యప్రదేశ్ కి బదిలీ కావడం జరిగిందని అదే సమయంలో భాగ్యనగరంలో ప్లేగు వ్యాధి విస్తరించిందని అప్పుడు తాను ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని పూజించి ప్లేగు వ్యాధికి అంతం చేస్తే సికింద్రాబాద్లో అమ్మవారికి ఆలయం నిర్మిస్తానని వేడుకున్నట్లు, వెంటనే వ్యాధి అంతరించిపోయిందని అప్పుడు తను 1815సం..లో సికింద్రాబాద్లో అమ్మవారి ఆలయాన్ని నిర్మించారని అన్నారు. అప్పటినుండి బోనాల పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని బీరప్ప వివరించారు. లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... బోనాలు పండుగ గోల్కొండలో మొదలవుతాయని ఆషాడం వచ్చే మొదటి పండుగ కాబట్టి ఆడపడుచులతో ఎంతో భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుపుకుంటారని ఎంతో నిష్టతో బోనం ఎత్తుకొని అమ్మవారికి సమర్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా లార్డ్స్ స్కూల్లో బోనాలు జరపడానికి కారణం విద్యార్థులకు బోనాల ప్రాముఖ్యత తెలపడేమెని అన్నారు. సంస్థ డైరెక్టర్ శ్రీలత మాట్లాడుతూ... బోనాల పండుగకు ఎంతో విశిష్టత ఉందని బోనం అంటే భోజనం అని అలాగే పోతరాజు అమ్మవారి తనయుడు అని చెప్పారు. బోనాలు వర్షాకాలంలో రావడానికి కారణం ఈ కాలంలో అంటువ్యాధులు ప్రబలుతాయని అమ్మవారు అట్టి వ్యాధులను పారదోలుతుందని విద్యార్థులకు బోధించారు. స్కూల్ ప్రిన్సిపల్ మరియన్ మాట్లాడుతూ... బోనాల పండుగకి శా య ప్రాముఖ్యత ఉందని చెప్పారు. పసుపు వేప ఆకులు యాంటీబయోటిక్ గా పని చేస్తాయని బోనంలో ఉన్న భోజనాన్ని శుభ్రంగా ఉంచుతాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అధినేత సిద్ధాల బీరప్ప, శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ శ్రీలత ప్రిన్సిపల్ మరియన్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అనువుగా వున్న స్థలాలను అడ్డుకున్నందున్నే రైతువేదిక అక్కడ నిర్మించారు

★కలకొండ సర్వే నెంబర్ 3లో గల కుంటభూమిలో రైతువేదిక నిర్మాణానికి అనువుగా ఉండదని అధికారులు తేల్చారు.

★ప్రైమరీస్కూల్ వెనుక ఉన్న భూమిని విరాళంగా ఇచ్చేందుకు ముందుకొచ్చిన దాతను కొందరు నాయకులు బెదిరింపులకు గురిచేసి అడ్డుకున్నారు.

★స్థానికంగా స్థలం దొరుకక కలకొండ సింగిల్‌విండో డైరెక్టర్ విరాళమిచ్చిన భూమిలో తప్పనిస్థితిలో రైతువేదిక నిర్మించాల్సి వచ్చింది :

రైతుసమన్వయసమితి మండల మాజీ డైరెక్టర్ గౌర్రె పవన్‌కుమార్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 27):కలకొండ సమీపంలోని ఐదు గ్రామపంచాయతిలకు చెందిన రైతులకు వ్యవసాయశాఖ సేవలను చేరువచేసేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతువేదిక నిర్మాణానికి ముందుకువచ్చిందని రైతుసమన్వయసమితి మండల మాజీ డైరెక్టర్, కలకొండ మాజీ సర్పంచ్ గౌర్రె పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. రైతువేదిక నిర్మాణానికి అవసరమైన స్థలం కొరకు అప్పటి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు కలకొండ రెవెన్యూ శివారులోని సర్వే నెంబర్ 3లో గల కుంటభూమిని అధికారులకు చూపగా పరిశీలించిన అధికారులు ఈ స్థలం రైతువేదిక భవన నిర్మాణానికి ఉపయోగపడదని తేల్చినట్లు, అనంతరం రైతులకు సౌలభ్యంగా వుండాలన్న తలంపుతో తనతో పాటు అప్పటి కలకొండ ఎంపిటిసి సభ్యులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ సుఖమేటి సత్తిరెడ్డిలు స్థానిక ప్రాథమిక పాఠశాల వెనకభాగంలో హైద్రాబాద్ బడంగ్‌పేట్ కార్పొరేటర్ అయిన ఆనంద్‌రెడ్డిని భూమి విరాళంగా ఇవ్వడానికి ఒప్పించగా స్థానికంగా ఉన్న కొందరు నాయకులు ఆయనను బెదిరింపులకు గురిచేయడంతో ఆనంద్‌రెడ్డి వెనుకంజ వేశారని పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు కలకొండ రైతువేదికను చంద్రాయన్‌పల్లి– కలకొండ మధ్యలో నిర్మించాల్సి వచ్చిన సందర్భాన్ని శనివారం ఆయన మేజర్‌న్యూస్‌తో వివరిస్తూ అనేక అగచాట్లను అధిగమిస్తూనే ఈ రైతు వేదికకు రోడ్డు లేకపోతే స్థలం ఇవ్వడానికి పసునూరి రామాచారి అనే వ్యక్తిని తాము ఒప్పించి అట్ట స్థలానికి కొంత డబ్బును బయానా కూడ చెల్లించి రైతువేదిక నిర్మాణానికి సన్నద్ధమవుతున్న సమయంలో సదరు నాయకులు రామాచారిని బెదిరింపులకు గురిచేసి భూమి ఇవ్వకుండ చేశారని పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. దీంతో ప్రాంత రైతాంగానికి అవసరమైన రైతువేదిక నిర్మాణం వేరేచోటకి తరలవద్దన్న తలంపుతో బిఆర్ఎస్ నాయకులు అందరూ కలిసి కలకొండ సింగిల్‌విండో డైరెక్టర్ అయిన సుఖమేటి సత్తిరెడ్డిని అడిగి తన భూమిలో కొంతభాగం రైతువేదిక నిర్మాణానికి విరాళంగా ఇచ్చేందుకు ఒప్పించిన అనంతరం అధికారులు రైతువేదిక నిర్మాణం పూర్తి చేసినట్లు వివరించారు. ప్రస్తుతం చంద్రాయన్‌పల్లి – కలకొండ మధ్యలో ఉన్న ప్రభుత్వ కార్యాలయానికి మహిళా ఏఇఓలను కాకుండ గతంలో మాదిరిగా పురుష ఏఇఓలను కేటాయించేలా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని పవన్‌కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులకు తల్లిదండ్రుల తర్వాత గురువే దైవం

★బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు ★27వ డివిజన్ పసునూరి బిక్షపతి చారి





బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 27): ప్రతి విద్యార్థులకు ఎంతగానో తల్లిదండ్రుల తర్వాత గురువే దైవతో ముఖ్యమని కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి అన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్లో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు స్థానిక కార్పొరేటర్ పసునూరు బిక్షపతి చారి ఆధ్వర్యంలో శనివారం తిరుమల హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీవాసుల నేతృత్వంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పసునూరి బిక్షపతి చారి మాట్లాడుతూ....అంకితభావంతో తన ఉద్యోగ ధర్మాన్ని నిర్వహించి అందరి ఆదర అభిమానాల మధ్య లో బదిలీపై వెళ్లడం బాధాకరంగా ఉందని, ఇక్కడి వారు చేసిన సేవలు ఇక్కడ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడ్డాయని అన్నారు. ప్రతి విద్యార్థులకు తల్లిదండ్రుల తర్వాత గురువే దేవుడితో సమానమని అన్నారు. ముఖ్యంగా ఈరోజు నేను కార్పొరేటర్ గా మీ ముందు ఉన్నాను అంటే నాకు చదువు చెప్పిన గురువులే కారణమని అలాంటి గురువులందరికి పాదాభివందనం చేస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చిన నూతన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు.నూతన ఉపాధ్యాయులు గతంలో పనిచేసిన ఉపాధ్యాయులకు దీటుగా పనిచేసే విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాలని అన్నారు. నూతన ప్రధానోపాధ్యాయులు కాంతారావు, లక్ష్మారెడ్డి, మంజుల, శశికళ, తదితరులు ఈ పాఠశాలకు వచ్చారని వారికి స్వాగతం పలుకుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అక్కి మాధవి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సైదులు తిరుమల హిల్స్ కాలనీ గౌరవ అధ్యక్షులు రఘుశ్రీ, ప్రధాన కార్యదర్శి పాలెం నరేందర్ గౌడ్, శ్రీధర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ భరత్, లోకేష్ ,అంగన్వాడి టీచర్ అరుణ, మానస, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫస్ట్ తెలంగాణ స్టేట్ ఘట్కా ఛాంపియన్షిప్ పోటీలను ప్రారంభించిన.... అందెల శ్రీరాములు యాదవ్



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 27): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రం గూడ గ్రామంలో సంజీవని పార్కులో ఘట్కా అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేల్ ఇండియాలో భాగంగా ఫస్ట్ తెలంగాణ స్టేట్ ఘట్కా ఛాంపియన్షిప్ పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ చేతుల మీదగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... ఈ పోటీలో పాల్గొన్న వారందరినీ అభినందించారు. అలాగే ప్రతి తల్లిదండ్రులు వారి యొక్క పిల్లలకు ఇలాంటి శిక్షణ ఇప్పించాలని దీని ద్వారా మానసికంగా శారీరకంగా పిల్లలు దృఢంగా ఉంటారని, ముఖ్యంగా ఈ ఘట్కా పోటీలో బాలికలు పాల్గొనడం మెచ్చుకోదగ్గ విషయమని అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అమ్మాయిలకు సెల్ఫ్ డిఫెన్స్ అనేది చాలా ముఖ్యమని అదే విధంగా తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఘట్కా అసోసియేషన్ వారికి తెలిపారు. అనంతరం ఘట్కా అసోసియేషన్ సభ్యులు అందరూ కలిసి శ్రీరాములను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, స్థానిక కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దడిగ శంకర్, జెక్కిడి మధుసూదన్ రెడ్డి, కొండ హేమంత్ రెడ్డి, శశిధర్ రెడ్డి, మారుతీ రెడ్డి, రావుల శివా, నగేష్, బీజేపీ బీజేవైఎం నాయకులు వివిధ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గానికి వెయ్యికోట్లు కేటాయించాలి

★ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా కల్వకుర్తికి వస్తున్న సి.ఎం నియోజకవర్గ సమస్యల పరిష్కారంపై స్పష్టమైన హామిఇవ్వాలి : మాడ్గుల మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 27): పుట్టి పెరిగిన సొంత నియోజకవర్గమైన కల్వకుర్తి అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వెయ్యి కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని మాడ్గుల మండల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్ కోరారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా నియోజకవర్గానికి విచ్చేస్తున్న ఆయనకు ఈ ప్రాంత సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగివున్నందున నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేయాలని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం జర్పులతాండలో శనివారం మాజీ ఎంపిపి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వెనుకబడ్డ ప్రాంతమైన పూర్వపు కల్వకుర్తి, ప్రస్తుత అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రాణిస్తుండడం ఆనందకరమన్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాల కంటే సొంత ప్రాంత సమస్యల పరిష్కారానికి ఆయన చొరవచూపితే నియోజకవర్గ ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తారని మాజీ ఎంపిపి పేర్కొన్నారు.

# ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 27): మాజీ రాష్ట్రపతి,మిస్సైల్ మ్యాన్ స్వర్గీయ అబ్దుల్ కలాం 9 వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. కలాం వర్ధంతిని పురస్కరించుకుని శనివారం మండలంలోని సెంట్ జోసెప్ పాఠశాలలో వందే మాతరం విద్యార్థి మహాఫోర్స్ నిర్వహికుడు ఊటు మహేందర్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. స్కిల్ డైవలప్‌మెంట్ ట్రైనర్, మాజీ ఎంపీటీసీ గుండాల సురేష్, ప్రిన్సిపల్ శాంతిప్రియ జోనేష్‌లు మాట్లాడుతూ...అబ్దుల్ కలాం జీవిత చరిత్రను విద్యార్థులు తెలుసుకోవాలని అవరం ఎంతైన ఉందని అన్నారు. నిరుపేద కుటుంబ నుండి వచ్చి గురువుగారి స్ఫూర్తితో, శాస్త్ర సాంకేతక రంగాలను దేశాని అందించారని తెలిపారు. నేటి విద్యార్థులు కలాంను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో నవీన్, మధు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.